REGD NO : APTEL 16144

జనస్వరం పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



స్వేచ్ఛ ఎవరి నుండి ఇవ్వబడదు...
మనకు మనమే తీసుకోవాలి

- సుభాష్ చంద్రబోస్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 97 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (05-06-2022) పేజీలు : 12

### రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలాసార్లు తగ్గాం...

# ఇప్పుడు మీరు తగ్గండి



- 2024లో జనసేన పార్టీయే ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది
- వైసీపీ విచ్ఛిన్నకర పాలన పోవలంటే అంతా ఏకమవ్వాలి
- ఓట్లు వేయని వారినే కాదు... వైసీపీ తప్పులను చెప్పినవారినీ వర్గ శత్రువులుగా ప్రకటిస్తున్నారు
- రాజకీయ కక్ష సాధింపుల కోసం మహిళలను లక్ష్యం చేసుకుని వేధిస్తే సహించేది లేదు
- శాంతిభద్రతలు బాగుంటే పెట్టుబడ్డులు వాటంతట అవే వస్తాయి
- అవినీతి ఆరోపణలపై జైలుకెళ్లిన వ్యక్తే అవినీతి అంతం అంటున్నాడు
- మంగళగిరి విస్తృతస్థాయి సమావేశంలో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్

**అమరావతి (జనస్వరం) :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని, అది ఒంటరిగానా? లేక బీజేపీతో కలిశా అన్నది కాలమే నిర్ణయిస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర ప్రయోజనాల కోసం టీడిపీ, బీజేపీతో కలసి ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మూడు ఆప్షన్స్ ఉన్నాయనీ చెప్పారు. ఒకటి బీజేపీ తో కలసి వెళ్ళి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, జనసేన, బీజేపీ, టీడీపీ కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, మూడు జనసేన ఒక్కటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అని తెలిపారు. తనను తాను తగ్గించుకున్నవాడు హెచ్చింపబడును బైబిల్ వాక్కును 2014, 19 సార్వత్రిక ఎన్నికల్లో పాటిందామని, ఇప్పుడు రాష్ట్ర ప్రజల క్షేమం కోసం మిగిలిన పార్టీలు తగ్గితే బాగుంటుందని అన్నారు. రౌడీ మూక, గూండాల గుంపు అయిన వైసీపీ నాయకులు పకడ్బందీగా రేపిన గొడవ కోనసీమ అల్లర్లు అని, ఇది ముమ్మాటికి జహుజన సిద్ధాంతం, ఐక్యతపై జరిగిన దాడిగానే జనసేన పార్టీ భావిస్తుందన్నారు. శనివారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "భారతదేశం కులాలతో నిర్మితమైన సమాజం. ఇక్కడి రాజకీయాలు కులాలతో ముడిపడి ఉంటాయి. ప్రస్తుత రాజకీయాలు గుణ ప్రధానంగా కాకుండా కుల ప్రదానంగా సాగుతున్నాయి. కుల నిర్మూలనతోనే సమాజం బాగుంటుందని డాక్టర్ అంబేద్కర్ చెప్పారు. ఆయన వ్యాఖ్యలను స్ఫూర్తిగా తీసుకొనే పార్టీ ఏడు సిద్ధాంతాల్లో ఒకటిగా కులాలను కలిపే ఆలోచన విధానం అని పెట్టాను. కుల నిర్మూలన జరగాలంటే ముందు ఆ కులాల మధ్య ఐక్యత ఉండాలని నమ్ముతాను. అందుకే కోనసీమలో బలమైన సామాజిక వర్గాలైన కాపు, శెట్టిబలిజ, ఎస్సీ వర్గాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడానికి సమావేశాలు, నిర్వహించాను. కుల నిర్మూలన అనేది ఒక్క రోజులో జరిగే ప్రక్రియ కాదు. కుల రాజకీయాలు చేయకూడదనే ఉద్దేశంతోనే 2014 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీకి మద్దతు ఇచ్చాను.

**మీరెంత రుద్దాలనుకొన్నా మాకు అంటుకోదు**

వైసీపీ అనేది... రాడీల మూక్క గూండాల గుంపు... నిరసనలు జరుగుతుంటే హెూం మంత్రి ఏం చేస్తున్నారు? గొడవలు జరగాలని వైసీపీ నెతలు కోరుకున్నారు. కోన సీమలో ఉన్న చక్కటి వాతావరణాన్ని కలుషితం చేయాలని కంకణం కట్టుకున్నారు. కోనసీమ అల్లర్లతో జనసినకు ఏదో అవుతుందనుకుంటే అది మీ తెలివితక్కువ తనమే... నేను కులాలను కలిపివాడిని... విడదీసి వాడిని కాదు. మీరు ఎంత రుద్దాలనుకున్నా మాకు అంటుకోదు.

**వైసీపీది విచ్ఛిన్నకరమైన ఆలోచన**

దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉన్న సామాజిక వర్గాలన్నీ కలిసి ఒక తాటిపైకి రావడాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు కోనసీమ అల్లర్లకు తెరలేపాయి. ఇది ముమ్మాటికీ జహుజన సిద్ధాంతం, ఐక్యత మీద జరిగిన దాడిగానే భావిస్తాం. వైసీపీ నాయకులది విచ్ఛిన్నకరమైన ధోరణి. కులాలు కుంపటి రాజేసి లబ్ధి పొందాలని చూస్తున్నారు. అందులో భాగంగానే శెట్టి బలిజలను వ్యక్తిగతంగా దూషించారు. రాజ్యాంగంపై గౌరవం ఉన్న ఏ వ్యక్తి కూడా జిల్లాకు అంబేద్కర్ పేరు

వివరాలు 3 లో ...



## గ్రూప్1లో అక్రమాలపై విచారణ చేయాలి?

- ప్రతిభావంతులకు అన్యాయం
- సరస్వతీ కటాక్షం ఉన్నా లక్ష్మీ కటాక్షం లేకపోతే ఉద్యోగం రాదా?
- మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ సమాధానం చెప్పాలి
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** ఏపీపీఎస్సీ వారు నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలలో డిజిటల్ వాల్యుయేషన్ కరెక్టా? లేక మాన్యువల్ వాల్యూమ్ కరెక్టా? మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ సమాధానం చెప్పాలి?

వివరాలు 4 లో ...

### జగనన్న విద్యాదీవెన కాదది...

## విద్యార్థుల పాలిట జగనన్న భస్మాసుర హస్తం



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 18వ రోజుకి చేరింది. 18వ రోజున స్థానిక 3వ మైలు సెంటర్, నవలాకులతోట ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి

వివరాలు 4 లో ...

## ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలి

- 5వ రోజుకు చేరుకున్న అమరణ నిరాహార దీక్ష
- జగ్గంపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జి పాటంశెట్టి సూర్యచంద్ర, శ్రీదేవి



**జగ్గంపేట, (జనస్వరం) :** మండలం వెంగయ్యమ్మపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర, శ్రీ దేవి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష నేటితో 5వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో శనివారం కూడా స్థానిక పిహెచ్ సి వైద్య బృందం వచ్చి సూర్యచంద్ర, శ్రీ దేవిలకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో సూర్యచంద్ర ఆరోగ్య పరిస్థితి గంట గంటకు క్షీణిస్తుందని.. వీలైనంత తొందరగా ఉన్నతాధికారులు వచ్చి ఈ సమస్యను పరిష్కరించి ఆయనను హాస్పిటల్‌కు తరలించాలని

వివరాలు 3 లో ...

# వ్యవసాయం - గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అనుసంధానం - ప్రకృతి వ్యవసాయం



## ఎడిటోరియల్

**వ్యవసాయం :**

భారతదేశంలో వ్యవసాయం చేసే రైతులు 45% పైన ఉన్నారు. ప్రపంచంలో 12% వ్యవసాయ భూమి భారతదేశంలోనే ఉంది. కానీ ప్రపంచ మార్కెట్లో భారత్ కేవలం 30% మాత్రమే. అయితే దేశానికి వెన్నుముక అని నానుడి చాటిచెప్పే నాయకులు, పత్రికలు, మీడియా, చివరకు రైతుకు మద్దతుగా నిలవక రైతు వెన్నెముక విరుస్తున్న ప్రభుత్వాలు. వ్యవసాయం యొక్క చరిత్ర పరిశీలిస్తే ఆదిమానవుడు వేటాడటం ద్వారా ఆహారాన్ని సముపార్జన చేసుకునే స్థితి నుంచి నెమ్మదిగా వ్యవసాయ పద్ధతులు నేర్చుకుని ఆహారాన్ని ఉత్పత్తి చేయడం నేర్చుకున్నాడు. పురాతత్వ శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం పప్పు దినుసులు, మొదలైన ఆహార పదార్థాలు, పశుపోషణ మొదలైన వృత్తులు క్రీస్తుపూర్వం 7000 లోని మధ్యధరా ప్రాంతానికి చెందిన దేశాల్లో బాగా వ్యాప్తి చెంది ఉండేవి. క్రీస్తు పూర్వం 3000 నాటికి ఈజిప్టియన్లు, మెసపటోమియన్లు పెద్దఎత్తున వ్యవసాయ పద్ధతులు, ఎరువులు వాడకం, సాగునీటి పద్ధతులు చేపట్టారు. కానీ సామాజిక ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి కీలకాంశం. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి ఒక కారణం వ్యవసాయంలో పురాతన పద్దతులు పాటించడం. వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రవేశపెట్టి ఆహార ధాన్యాల ఉత్పాదకత పెంచే నిమిత్తం మూడో ప్రణాళిక కాలం నుంచి చర్యలు చేపట్టినా స్వయం సమృద్ధి సాధించడం లో ఇంకా వెనుకబడే ఉన్నాం.

**మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు అనుసంధానం :**

ముఖ్యంగా వ్యవసాయంలో దుక్కి దున్నడానికి, రసాయన ఎరువులకు, కలుపు తీయడానికి, గట్లు ఎత్తడానికి, మొక్కలు నాటడానికి, చివరికి పంట చేతికి వచ్చిన వరకు కూలీలు అవసరం. దీంతో రైతులు పంట నుంచి వచ్చే ఆదాయం కంటే చివరికి అప్పులు చేసి పరిస్థితి. కాబట్టి గ్రామీణ ఉపాధి హామీ పథకం కు వీటిని అనుసంధానం చేయాలి దీనివల్ల రైతు బ్యాంకులకు అప్పులు అయి సగటున రోజుకు 42 మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులను అప్పుడు బారిన పడకుండా రక్షించవచ్చు దీని ద్వారా వలసలు నివారించి సుస్థిర జీవనోపాధి కల్పించవచ్చు. గ్రామీణ స్థాయిలో ప్రతి పంచాయతీకి శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి ఉచితంగా రైతు పంటను నిల్వ చేసినట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. రైతులు దగ్గర పంటను ప్రభుత్వం గ్రామాలకు వచ్చి కొని రైతుకు పంట డబ్బును ఒక వారం రోజుల్లో చెల్లించగలగాలి. అలా చేయక ఒక నెల, రెండు నెలలు గడువు పెట్టితే, రైతులు ప్రభుత్వానికి పంటను ఇవ్వక డబ్బు అవసరం నిమిత్తం మధ్య దళారులకు ఇవ్వడం వలన తక్కువ డబ్బుకు పంట కొనడం వలన రైతు నష్టపోతున్నాడు. అలాగే ప్రతి రైతుకు ప్రభుత్వ వ్యవసాయ యంత్రాలు యంత్రపరికరాలు 80% రాయితీతో ఇవ్వాలి. ప్రతి ఎకరా దాటిన రైతులకు ఉచిత బోర్లు వేయాలి. మహారాష్ట్రలో, ఢిల్లీలో రైతులు రోడ్ల మీదకు వచ్చి మహాపాదయాత్ర అందరికీ గుర్తుండే ఉంటుంది. రైతు రోడ్డు మీద వచ్చే పరిస్థితి ఉంది అంటే దేశంలో రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

వ్యవసాయంపై అవగాహన స్నేహితులకు కల్పించే దృష్ట్యా ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారిని నియమించి మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా మన పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలి. రైతుల మధ్య సమన్వయం కోసం, వారు చర్చించుకోవడం కోసం ప్రతి పల్లెకు రైతు వేదిక నిర్మించాలి. పంట నూర్పిళ్ళు కోసం రైతు కళ్లాలో లేదా ప్రభుత్వ భూమిలో ఉచిత కళ్ళాలు నిర్మించాలి. అవినీతి బెడద నుండి రైతును విముక్తి కలిగించే విధంగా వారికి భూమి హక్కు స్పష్టంగా ఉండేలా కొత్త రెవెన్యూ చట్టం తేవాలి. రైతులకు ఉచిత విద్యుత్ కనీసం 16 గంటలు అయినా ఇవ్వాలి. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ఎల్సీడీ వేసి రైతులకు పంటలపై, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి. పత్రికలలో ప్రతి రోజు ఒక పేజీ కేటాయించాలి. టీవీలో అవగాహన కల్పించే చర్చ జరగాలి. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో మొక్కజొన్న సాగు ఎక్కువగా జరుగుతుంది. మొక్కజొన్న కోళ్ల దానాకు ఉపయోగిస్తున్నారు. దేశంలో 2కోట్ల 4 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతున్నట్లు అధికారిక లెక్కలు. కానీ ఇప్పుడు వర్షాలు కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ఎండబెట్టే సమయంలో మొక్కజొన్న వర్షంకు తడవడంతో ఆ గింజలు నాని మొక్కలు మొలకెత్తి పంట పాడైపోయే పరిస్థితి. కావున ప్రభుత్వం వీరికి పరిహారం కల్పించి రైతులను ఆదుకోవాలి. పిల్ల కాలువల ద్వారా వ్యవసాయ భూములకు నీరు అందించి పంట భూమి పరిమాణం పెంచాలి.

వ్యవసాయ రంగంలో డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ప్రత్యేక కోర్సులు ఉన్నట్లుగానే ఇంటర్మీడియట్ నుంచే ఒక పాఠ్యాంశంగా వ్యవసాయం గురించి ఒక పాఠం పెట్టి విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించాలి. అలాగే పాఠ్యపుస్తకాలలో ఇంటర్ నుంచే ఒక పాఠంగా పెట్టి చట్టాలు, రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించి భయం పోగొట్టాలి. వ్యవసాయ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించాలి. విద్యార్థులకు భూమి పరీక్ష ప్రయోగశాలను ఏర్పాటు చేసి గ్రామాల్లోనే భూపరీక్షలు చేయాలి.

**ప్రకృతి వ్యవసాయం (సేంద్రియ వ్యవసాయం) :**

ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం ప్రకృతి సిద్ధమైన ఎరువుతో చేసేది ప్రకృతి వ్యవసాయం. భారతదేశంలో క్రీస్తు పూర్వం నుండి బ్రిటిష్ పాలన వరకు వ్యవసాయం ప్రకృతి గానే జరిగేది. స్వాతంత్రం వచ్చిన తరువాత విదేశీ కంపెనీలు తమ కృత్రిమ ఎరువులు భారత్ లో విక్రయించడంతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని భ్రమ కలిపించడంతో ఎరువులు ఎంచుకుని చివరికి పంట దిగుబడులు పెరగక 1970వ శకం నుండి రసాయన ఎరువులు ధరలు విపరీతంగా పెరిగి, అప్పులు తీర్చలేని పరిస్థితులకు రైతులు చేరుకున్నారు. దుక్కి దున్నాలన్నా, ఎద్దులు కొనాలన్నా, ట్రాక్టర్ దుక్కి అయినా, బ్యాంకు రసాయన ఎరువుల కోసం అప్పు కట్టలేని పరిస్థితితో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటలు విషతుల్యమై ఆరోగ్యంపై ప్రభావం, భూసారాన్ని కోల్పోవడం వంటి పరిణామాలు చివరకి రైతులు తమ పిల్లల్ని వ్యవసాయం కాకుండా ఉద్యోగం, వ్యాపారం వైపు మళ్ళేలా చేయడం జరుగుతుంది. అంతేకాకుండా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ చేయడం వలన దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ భూములు తగ్గిపోయి ఆహార ఉత్పత్తి కొరత ఏర్పడి కూరగాయలు- ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ భయంకరమైన కారణాలే రైతులను తిరిగి పూర్వ సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా చేశాయి.

భారతదేశంలో ఆచరిస్తూ వ్యవసాయంలో మూడు పద్ధతులు ముసనోబు పుమ్ఓకా (జపాన్), హ్యాన్ క్యూబో (కొరియా), పాలేకర్ పద్ధతి.

భారత దేశంలో పాలేకర్ పద్ధతి అతి ముఖ్యమైనది. ఈ వ్యవసాయం రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయం సేంద్రియ వ్యవసాయం. దీన్ని పవన్ కళ్యాణ్ లాంటి జనాదరణ ఉన్న వ్యక్తి ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమాలు చేసి ప్రోత్సహించండి శుభ పరిమాణం. ఇలా ప్రముఖులు దీనిపై అవగాహన కల్పించి ప్రభుత్వం, పత్రికలు, మీడియా రైతును ప్రోత్సహించాలి. కొందరు ఉద్యోగులు బెంగళూరు, చెన్నై వంటి నగరాలలో ఉన్నత ఉద్యోగాలు చేసిన వారు సైతం తమ ఉద్యోగాలు సెలవులు ఉన్న సమయంలో సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టి లక్షలు సంపాదించిన వారు కూడా ఉన్నారు. వ్యవసాయం చేస్తే అమ్మాయిని ఇవ్వం అని ఆలోచించే ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచన మార్చుకునే రోజు రావచ్చు.

**సేంద్రియ వ్యవసాయంలో మిశ్రమ పంటలు :**

సేంద్రియ వ్యవసాయంలో మిశ్రమ పంటలు, పలు లేదా బహు పంటలు మరియు అంతర పంటలు తప్పని సరిగా సాగు చేయవలెను . వివిధ పంట మొక్కలు భూమిలోని వేర్వేరు లోతుల నుండి వాటికి కావలెను పోషక పదార్థాలను గ్రహిస్తాయి. కొన్ని పంటలు కలిపి మిశ్రమ పంటలుగా సాగు చేస్తే పంటలు బాగా పండుతాయి. కొన్ని పంటలు కలిపి వేస్తే పంట నష్టం వస్తుంది. కాబట్టి రెండు లేదా అంతకన్నా ఎక్కువ రకాల పంటలను వాటి అవసరాలను బట్టి సాగు చేయవచ్చును. అంతేగాక మిశ్రమ, పలు పంటలను సాగు చేయడం వలన పురుగులు తాకిడిని తగ్గించవచ్చును. నేలను ఆరోగ్యంగా ఉంచుటలో, సూక్ష్మజీవులు సహజ సిద్ధంగా పనిచేయడంలో పంట మార్పిడి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వివిధ రకాల పంట మార్పిడి పద్ధతులను ప్రాంతాలవారీగా చాలా కాలం ముందే నిర్ణయించారు. నేలను ఆరోగ్యంగా ఉంచుటలో, సూక్ష్మజీవులు సహజ సిద్ధంగా పనిచేయుటలో పంట మార్పిడి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వివిధ రకాల పంట మార్పిడి పద్ధతులను ప్రాంతాలవారీగా చేయవలెను. నేల భౌతిక స్వభావం, నేల సార0 వృద్ధి చె0దుతు0ది. నేలలో సుక్ష్మజీవుల వృద్ధికి, తద్వారా మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యతకు ఉపయోగపడి ప0టల అధిక దిగుబడి దోహద0చేస్తు0ది. నీటిని ఎక్కువ రోజులు నిల్వ చేసుకొనే సామర్థ్యమును నేలకు ఆపాదించుతుంది. ఆహారపు అడవుల పద్ధతిలో భూమి లేనివారు, గ్రామీణ నిరుద్యోగులూ సమష్టిగా ఖాళీగా ఉన్న భూములను కొద్దికాలం పాటు కౌలుకి తీసుకుని ఆ జీవావరణానికనువైన బహుళ ఉపయోగాలున్న అనేక రకాల చెట్లను నాటుతారు – అంటే ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని ఆహారం, వంట చెరకు, పశుగ్రాసంతో పాటు ఫర్నీచర్ తయారీకి అవసరమైన కలపను కూడా కాలానుగుణంగా అందించ గలిగే విధంగా సరైన చెట్లనూ, పొదలనూ, తీగలనూ, గడ్డి జాతులనూ, దుంపలనూ తగినట్టుగా ఎంచుకోవడం. వైపరీత్యాల సందర్భంలో సంభవించే విషమ పరిస్థితులను ఎదుర్కోవడంలో ఈ పద్ధతి విజయం సాధించవచ్చు.

**రైతు గురించి గుంటూరు శేషేంద్ర శర్మ వ్రాసిన కవిత:**

**నేను డ్యాములు ఎందుకు కడుతున్నానో తెలియదు**
**భూములు ఎందుకు దున్నుతున్నానో తెలియదు**
**నా బ్రతుకు ఒక సున్నా కానీ నడుస్తున్న, వేలు కాళ్ళై**
**నడిచే చెట్టు మనిషి**
**చెట్టు గా ఉంటే ఏడాదికి ఒక వసంతమైనా దక్కేది**
**మనిషినై అన్ని వసంతాలు కోల్పోయాను**

by
బోడసింగి రామక్రిష్ణ
ట్విట్టర్ : @bodasingirk

# రాష్ట్ర ప్రయోజనాల కోసం చాలాసార్లు తగ్గాం... ఇప్పుడు మీరు తగ్గండి

(మొదటిపేజీ తరువాయి)



పెడతామంటే గొడపెట్టరు. ఇద్దరు స్థానిక వైసీపీ నాయకుల మధ్య గొడవను రాజకీయ లబ్ధికోసం వైసీపీ ఈ స్థాయికి తీసుకెళ్లి... మంత్రి, ఎమ్మెల్యేలను బాధితులను చేసింది. పేరు మీరే ప్రతిపాదించి, గొడవలు మీరే సృష్టించి అమయకులైన జనసైనికులను అరెస్టు చేస్తున్నారు. అల్లర్లు జరుగుతాయని ముందే హెచ్చరికలు వచ్చినా హెూమ్ మంత్రి, డీజీపీ, పోలీస్ వ్యవస్థ ఏం చేస్తున్నాయి. గొడవలు జరగాలని మీరు కోరుకున్నారు కాబట్టే నిర్లక్ష్యంగా వ్యవహరిందారు. కులాలు, మతాల మధ్య గొడవలు పెట్టి లబ్ధిపొందాలని జనసేన పార్టీ ఏ రోజు భావించదు. నేను కులాలను కలిపే వాడినే తప్పితే విడదీసే వాడిని కాదు. అంటేద్కర్‌పై అభిమానం ఉంది కనుకే పోరాటయాత్రను విశాఖపట్నం అంబేద్కర్ భవన్ నుంచి ప్రారంభించాను. మా పార్టీ లీగల్ సెల్‌కు అంబేద్కర్ లీగల్ సెల్ అని పేరు పెట్టుకున్నాం. ఒక విమర్శ వస్తే ఆడబిడ్డలను అడ్డుపెట్టుకొని మాట్లాడ వద్దు. గొడవలను అడ్డుపెట్టుకొని, రాజకీయ వేధింపులకు దిగుతూ మహిళలను లక్ష్యంగా చేసుకొన్నా, వారి జోలికి వచ్చినా మేం ఏ మాత్రం సహించబోం. మా మీదకు వస్తే భరిస్తాం... మా పార్టీ మీద విమర్శలు చేస్తే సమాధానం చెబుతాం... అంతేగానీ మహిళలను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే ఊరుకొనేది లేదు. గడప గడపకు కార్యక్రమంలో ధాన్యం కొనుగోలులో అక్రమాలను ఒంగోలు నియోజకవర్గం కొత్తపట్నంలో ప్రశ్నించిన మహిళపై దుర్భాషలకు దిగారు. ధాన్యం కొనుగోలులో అక్రమాల గురించి వైసీపీ ఎంపీయే స్వయంగా చెప్పారు. ఒక క్వింటాల్ బస్తా మీద రూ.వెయ్యికి పైగా అవినీతి చేస్తున్నారని తెలిసింది.

**ఓటు వేయని వారిని వర్గ శత్రువులుగా ప్రకటించుకున్నారు**

ఒక కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయలేము. అన్ని కులాలు ఓట్లు వేస్తేనే ఈ రోజు వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఒక రెడ్డి సామాజిక వరామో, ఎస్సీ సామాజిక వర్గ ఓట్లతోనో అందలం ఎక్కలేదు. అన్ని వర్గాలు కలిసి ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారు. నిజంగా కాపుల మొత్తం జనసేన పార్టీకే ఓట్లు వేస్తే ఈ రోజు జనసేన పార్టీయే అధికారంలో ఉండేది. అధికారంలోకి రాగానే కమ్మ సామాజిక వర్గాన్ని వర్గ శత్రువుగా వైసీపీ ప్రకటించుకుంది. కమ్మవారి ఓట్లు కోసం ఈ మాట మాట్లాడటం లేదు. సమాజ హితవు కోరుకునే వాడిగా ఈ మాట చెబుతున్నాను. కమ్మ సామాజిక వర్గానికి చేయాల్సిన నష్టం అంతా చేసేసే ఒక జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెడితే సరిపోతుందా? వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడారని సొంత పార్టీ ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై మాటల దాడికి, కేసులతో దాడికి దిగి క్షత్రియ వర్గాన్ని వర్ల శత్రువులుగా ప్రకటించారు. ప్రకాశం. జిల్లాలో తమ వైసీపీ నాయకుల తప్పిదాలను. ఎత్తి చూపించిన వైశ్య సామాజిక వర్గానికి చెందిన వైసీపీ సానుభూతిపరుడ్ని వేధించి వైశ్యులని వర్గ శత్రువులుగా ప్రకటించారు. కోనసీమ ఘటనతో బీసీ వర్గాలను వర్ల శత్రువులుగా ప్రకటించారు. ఇప్పుడు పరిస్థితులను విశ్లేపిస్తే భయ గోదావరి జిల్లాలను ఇక వైసీపీ మరచిపోవచ్చు.

**అవినీతి ఆరోపణలతో జైలుకెళ్ళి...**

వైసీపీ అదినాయకుడికి 44 ఏళ్లు ఉంటాయి. మరో పాతికేళ్లు రాజకీయ భవిష్యత్తు ఉంది. ఆయన నాన్న ఉన్నత పదవిలో ఉన్నప్పుడు ఈయన బాగా సంపాదిందారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ అవినీతి ఆరోపణలతోనే జైలుకు కూడా వెళ్లారు. ఇప్పుడు ఆయన అవినీతి అంతం. చేస్తామని, దానికోసం ప్రత్యేక యాప్ లాంచ్ చేయడం విడ్డూరంగా ఉంది. అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషేధం అని చెప్పి ప్రభుత్వమే. స్వయంగా రేట్లు పెంచి మరి మద్యాన్ని అమ్ముతోంది. ఒక ప్రైవేటు కంపెనీకి ఇసుక టెండర్ మొత్తం కట్టెట్టి... దాని ముసుగులో మొత్తం డబ్బులు ఒకరి జేబులోకి వెళ్లేలా ప్లాన్ చేశారు. ఈ అవినీతి గురించి కూడా చెప్పాలి. వైసీపీ అంటే యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక యువజనులకు ఉద్యోగాలు లేవు. శ్రామికులకు ఉపాధి లేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. కోనసీమకు అంబేద్కర్ పేరు పెట్టడాన్ని జనసేన పార్టీ స్వాగతిస్తుంది. అయితే కోనసీమ ప్రజలు అభిప్రాయాలను కూడా తీసుకోవాలి. ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కోనసీమ అల్లర్లు తాలుకా కోపతాపాలు తగ్గడానికి పార్టీ తరపున శాంతి కమిటీలు వేస్తాం.

**బీజేపీతో కలిసి పని చేస్తాం**

"భారతీయ జనతా పార్టీతో కలిసి ఎందుకు కార్యక్రమాలు చేయడం లేదని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కచ్చితంగా భారతీయ జనతా పార్టీతో కలిసి కార్యక్రమాలు ఉంటాయి. నేను ఉమ్మడి సీఎం అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు ఎవరు నాకు చెప్పలేదు. కొన్ని వార్తా కథనాలు చూసి స్పందించడం తగదు. కచ్చితంగా భారతీయ జనతా పార్టీతో కలిసి మా ప్రయాణం ఉంటుంది. దీనికి సంబంధించి పూర్తి స్తాయి రోడ్డు మ్యాప్ కూడా త్వరలోనే అందుతుందని ఆశిస్తున్నాను. బీజేపీ జాతీయ నాయకులతో రాష్ట్రం లోని శాంతిభద్రతలు, అప్పులు, రాజకీయాలు ఇలా అనేక అంశాలపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నాం. గెలుపు అనేది మన ఐక్యత మీద ఆధారపడి ఉంటుంది. కానీ (చాలామంది ఎదుట వారి శక్తి అనుకుంటారు. కచ్చితంగా ఐక్యంగా పోరాడండి. పొరపొచ్చాలు లేకుండా గెలుపు కోసం పని చేద్దాం.

**అందరి అభ్యున్నతే జనసేన విధానం**

సామాన్యునికి భారంగా, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కష్టంగా మారిన ఇసుకను జనసేన పార్టీ ప్రభుత్వంలో అల్పాదాయ వర్గాలకు ఉచితంగా ఇచ్చే ఏర్పాటు చేస్తాం. ప్రతి ఏడాది లక్ష మంది యువతను వ్యాపారులుగా మలిచి, వారి ద్వారా ఉపాధి పొందే వారిని తయారు చేస్తాం. దీని కోసం జనసేన ప్రభుత్వంలో సౌభాగ్య నిధి కింద పదివేల కోట్ల రూపాయలు కేటాయిస్తాం. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులు కోరుతున్న కంట్రిబ్యూటరీ పెన్సన్ స్కీమ్ విధానాన్ని కచ్చితంగా రద్దు చేస్తాం. దీనికి జనన్న కట్టుబడి ఉంది. రైతు. ఆత్మహత్యలకు ప్రధాన కారణం సరైన గిట్టుబాటు ధర రాక పోవడం... జనసేన ప్రభుత్వంలో రైతుకు తాను పండించే పంటకు కచ్చితంగా మద్దతు. ధర వస్తుంది. దీని కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. ప్రజా సంజీమం లక్ష్యంగా జనసేన పార్టీ అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది.

**పెట్టుబడులు రావాలంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి...**

అదానీ, గ్రీన్ కో అరబిందో వంటి సంస్థలలో ఎంఓయూలు కుదిర్చుకునేందుకు దావోస్ వరకు వెళ్లాల్సిన అవసరం లేదు. అక్కడ ఒకరికి ఒకరు బొకేలు ఇచ్చుకుని, సూట్ లతో ఫోటోలు దిగడానికి ప్రజాధనం వృధా చేయాల్సిన అవసరం అంతకంటే లేదు. రాష్ట్ర సమైక్యంగా ఉంటే పెట్టుబడులు అవే వస్తాయి. రాష్ట్రలో శాంతిభద్రతలు చక్కగా ఉంటూ, లందాలు అడగని ప్రభుత్వం ఉంటే, ఉద్యోగులకు భద్రత ఇచ్చే పాలన ఉంటి, ముఖ్యంగా ఆడబిడ్డలకు రక్షణ ఇచ్చి వారికి ఆర్థిక స్వావలంబన చూపే పాలన వుంటే విదేశీ పెట్టుబడిదారులు వారే వస్తారు. రాష్ట్రంలో వద్దన్న పెట్టుబడులు పెడతారు. చక్కగా ఉపాధి మార్గాలను సృష్టిస్తారు. దానిని ప్రస్తుత పాలకులు తెలుసుకోవాలి. అలా కాకుండా దావోస్‌కు వెళ్లి ఎంఓయూ అంటే పరిశ్రమలు రావు.

**భావోద్వేగాలు తగ్గించుకోండి**

కాష్ట విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో కొన్ని అసహజ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఆంధ్ర ప్రజలు కులాలు, భావోద్వేగాలతో రగిలిపోతున్నారు.

దీనివల్ల వ్యక్తిగతంగా గాని రాష్ట్రానికి గాని ఏమాత్రం ప్రయోజనం ఉండదు. అణువులన్నీ కలిసి అణుశక్తి గా ఏర్పడితే దాని విస్ఫోటనం ఎంతగా ఉంటుందో, ప్రజలంతా కలిసి అణుశక్తిగా మారితే అంతటి శక్తి సాధ్యం. దీనిని గుర్తుంచుకోవాలి. శత్రు దేశాల సైనికులే పరస్పరం మిత్రులుగా మారి పోతున్న సమయంలో ఆంధ్రాలో మాత్రం పరిస్టితి భిన్నంగా ఉంది. అంతా ఒక్కటి అవుదాం. కులాలు, మతాల కుంపట్లలో మనం ఉంటే కొందరు దాన్ని మంచి అడ్వాంటేజ్‌గా తీసు కుని ఆడుకుంటారు. గుర్తుంచుకోవాలని" అన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదంటే ఆయన ఆరోగ్య పరిస్థితి మన చేయి దాటిపోతుందని అధికారులకు నివేదిక పంపించామని చెప్పారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నానికి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ జిల్లా ఏ. పి.డి వచ్చి గతంలో వచ్చిన అధికారులు చెప్పిన విధంగానే మీరు చెప్పిన విషయాలు అన్ని పరిగణలోనికి తీసుకున్నామని.. వెంటనే మా పై అధికారులకు ప్రాథమిక నివేదిక పంపిస్తామని చెప్పారు.. తప్ప నష్టపోతున్న వెంగయ్యమ్మపురం ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరిగే విధంగా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని.. చెప్పకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా అక్కడకు వచ్చిన అధికారులతో సూర్యచంద్ర మాట్లాడుతూ.. రామయ్యమ్మ అనే ఒక మహిళ చనిపోయి ఒక సంవత్సరం అవుతున్నా ఆమె పేరుపై మస్తర్ ఎలా పడుతుంది. ఆమె అకౌంట్ లోకి ఎలా డబ్బు వస్తుందని ప్రశ్నించారు. తరువాత అక్కడ ఉన్న గ్రామ ప్రజలు, జన సైనికులు మాట్లాడుతూ.. మాకు న్యాయం జరగడం కోసం మా అందరికీ బదులుగా ఆయన నిరాహార దీక్ష చేస్తున్నారని.. ఈ క్రమంలో అధికారులు తక్షణమే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకుని వెళ్లి విచారణ జరిపించాలని.. ఒకవేళ విచారణ జరిపించడంలో ఏమైనా జాప్యం జరిగి సూర్యచంద్ర గారికి గాని అనుకోనిది ఏమైనా జరిగితే తర్వాత జరగబోయే పరిణామాలు మీ ఊహకు కూడా అందవని హెచ్చరించడం జరిగింది.

# నారీస్వరం

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రకృతి సహజసిద్ధంగా ప్రసాదించిన విలువైన సంపదలు భూమి, గాలి, నీరు, వృక్షాలు వీటి మీద ఆధారపడి జీవనం సాగించే మానవులకు తరగని సంపద లభ్యత పర్యావరణం అయితే సకల జీవ రాశులకు ప్రాణాధారం అయిన పర్యావరణం చేతులారా మార్పులు చేస్తూ నష్టపరుచుకుంటున్నారు. అభివృద్ధి అంటూ,ఆర్థిక అవసరాలు అంటూ అమ్మ లాంటి ప్రకృతిని దాడి చేసి దోచుకుంటున్నాం. మన జీవితంతో ముడిపడి ఉన్న భూమి, నీరు, గాలి మన పరిసరాలను, వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. భూమి మీద మొక్కలు నాటి నీరు పోసి పెంచి ఆ మొక్కలు అందించే స్వచ్ఛమైన గాలిని పీల్చాలి ఇది ధర్మం కానీ అభివృద్ధి, ఆధునికత పేరుతో భూమిని తవ్వుతున్నాం, చెట్లు నరికేస్తున్నాం, నీరు నిలిచేందుకు తావు లేకుండా చేస్తున్నాం. సహజత్వాన్ని కోల్పోతే సంకటాలు ఎదురవుతున్నాయి వృక్షాలలో నిండైన అడవులు పచ్చదనంతో అలరాలాల్సిన ప్రదేశాలను వాటిని నరికి వేసి ఇనుము, సిమెంట్లతో కాంక్రీటు జంగల్ గా మార్చుకుంటున్నాం. ప్రాణం పోసే ప్రాణ వాయువును ప్రాణాంతకంగా మార్చుకుంటున్నాం. స్వచ్ఛత నిండిన గాలి, నీరు, భూమిని బాగు చేయలేనంత కలుషితంగా మురికి కూపాల్లా మార్చుకుని వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నాం, వాతావరణం లో మార్పులు ఏర్పడి భూతాపం పెరిగి పర్యావరణానికి ప్రమాదాన్ని తెస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం, విష పూరిత రసాయనాలు,శాస్త్ర విజ్ఞానం ,సాంకేతిక పరిజ్ఞానం పెరగటం, పరిశ్రమలు వదిలే వ్యర్థాలు పర్యావరణానికి మరింత హాని చేస్తున్నాయి. ప్రకృతి సహజత్వాన్ని, పవిత్రతను పాడు చేసి విషమయం చేసుకుంటూ వైపరీత్యాలకు కారణం అవుతున్నాం మన మనుగడకు కారణం మైన ప్రకృతిని మనమే నాశనం చేసుకొని మనలను కాపాడాల్సిన ప్రకృతి కబళించే పరిస్థితిని సృష్టించుకుంటున్నాం. తుఫానులు, భూకంపాలు, నీటి తో కళ కళ లాడాల్సి చెరువులు నదులు సైతం ఎండిపోయే పరిస్థితి, అనా వృష్టి లేదా అతి వృష్టి, ఆకారణ వరదలు, భూగర్భ జలాలు ఇంకిపోవడం జీవ వైవిధ్యాన్ని దెబ్బ తీస్తున్నాయి పర్యావరణ కాలుష్యంలో నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ముఖ్యమైనవి మనం జీవించడానికి నీరు అత్యవసరం భూగోళం పై మూడు వంతులు నీళ్లు ఉన్నా మనకు ఉపయోగపడేది ఒక్క శాతం మాత్రమే. నీళ్లను పొదుపుగా వాడి వృధాను తగ్గించాలి.

వ్యవసాయం చేసేటప్పుడు రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడటం వల్ల భూ పొరల్లోకి రసాయనాలు చేరి కాలుష్యం అవుతుంది. పట్టణాలు, నగరాల్లో ఫ్ వాహనాలు, ఫ్యాక్టరీల నుండి వెలువడే పొగ, చెత్తను కాల్చడం వల్ల గాలిలోకి ప్రమాద కరమైన రసాయనాలు చేరుతున్నాయి విపరీతమైన శబ్ద కాలుష్యానికి దారి తీస్తున్నాయి. మనం నివసించే భూమి, పీల్చే గాలి, తాగే నీరు అన్నీ కలుషితం. ఆ ప్రభావం వల్ల కలిగే నష్టాల నుండి బయట పడాలంటే ప్రకృతి పరిరక్షణ తప్ప ప్రత్యామ్నాయం లేదు అలాంటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు 1970లో మొదటి ధరిత్రి దినోత్సవం జరిగింది, అణ్వాయుధాలకు వ్యతిరేకంగా గ్రీన్ పీస్ ఉద్యమం మొదలు అయింది. 1972లో జూన్ 5 వ తేదీన అంతర్జాతీయ స్థాయిలో మొట్టమొదటి పర్యావరణానికి సంబంధించిన సదస్సుస్వీడన్ లో జరిగింది ప్రతి సంవత్సరం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం గా జరపాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ప్రపంచ దేశాలన్నీ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలుసుకున్నారు. దాని కోసం ప్రయత్నాలు చేస్తున్నారు రాజ్యాంగంలో పర్యావరణ పరిరక్షణ ద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడే హక్కు ప్రభుత్వాలకు ఇచ్చిన మొదటి దేశం మనది, దాదాపు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం 10 వివిధ రకాల చట్టాలను చేశారు ఎన్ని చట్టాలు ఉన్నా బాధ్యత మరిచి ప్రవర్తిస్తుంటే ప్రకృతి ప్రకోపాలకు భారీ మూల్యం చెల్లించుకుంటూ ఉండాలి. నేలపైన, నీటిలో ఉన్న అన్ని జీవరాశులు గాలి కాలుష్యం బారిన పడుతున్నాయి. నీరు, నేల, గాలి కలుషితమైతే మన పరిసరాలు, మన శరీరాలు కలుషితం కాకుండా ఉంటాయా అందుకే ప్రకృతి పరిరక్షణ అవశ్యం ప్రకృతిని పరిరక్షించడమంటే మనల్ని మనం రక్షించుకోవడమేకాదు, భావితరాలకు భద్రమైన, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాల్సిన బాధ్యత మన మీద ఉంది. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం పాటు పడే జనసేన పార్టీ ముఖ్య సిద్ధాంతం గా "పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం" ఉంది. అందులో భాగంగానే మన నుడి మన నది, సుజల సీమ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షిస్తే భావి తరాల భవిష్యత్తుకు సాయం చేసినట్లే.

– నారీశ్వరం టీం

## టీం పిడికిలి పోస్టర్ల ఆవిష్కరణ



**పార్వతీపురం, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం, నడుకూరు గ్రామంలో టీమ్ పిడికిలి పోస్టర్ సీబీఐ దత్తపుత్రుడుకి జనసేన సవాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఆటోకి అతికించి అంతరరం ఆటోలో ఉన్న ప్రయాణీకులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో ఆంధ్రప్రదేశ్ ఆత్మహత్యలు చేసుకున్న మూడు వేల మంది కౌలురైతుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయలు చెప్పున తన సొంత డబ్బును పంచుతున్నారు. అన్నపెట్టె రైతన్నను ఆదుకుంటున్న నిజమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు వివరించి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ గాజుగ్లాసు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టీమ్ పిడికిలి కోఆర్డినేటర్ మత్స. పుండరీకం, వజ్రగడ్డ రవికుమార్(జాని), బి.పి. నాయుడు, వాన మహేష్, కంటు మురళి, సాధు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## కె.కన్నాపురంలో కదం తొక్కిన జనసేన



**దెందులూరు (జనస్వరం) :** నియోజకవర్గంలోని, కె.కన్నాపురం గ్రామంలో శ్రీ శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర సంబరాలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు దెందులూరు జనసేన పార్టీ తరపున పాల్గొన్న జనసేన నాయకులు కొఠారు ఆదిశేషుని, భారీ ర్యాలీతో జనసైనికులు స్వాగతం పలికారు. తమ ఊరి జాతరలో జనసేన పార్టీ తరపున ప్రాతినిధ్యం కనిపించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. దీనిని శుభ సూచికంగా భావిస్తున్నామని, ఇక నుండి పవన్ కళ్యాణ్ సీఎం అయ్యేదాకా నిరంతర కృషి చేస్తామని కొఠారు ఆదిశేషు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, మట్టా రంగబాబు, తిరుపతి వాసు, కోలా నాగరాజు, ఏనుగు రామకృష్ణ, ఉజ్జు నాగరాజు, కన్నాపురం సాయి, ఉదయ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నీటి కొరత తీరుస్తున్న జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు



**పాలకొండ (జనస్వరం) :** రెండు రోజుల నుంచి వర్షాల కారణంగా కరెంటు లేకపోవడంతో ప్రజలు పలు రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. అందులో ముఖ్యంగా తాగు నీటికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భన సత్తిబాబు వారి కష్టాలను చూసి చలించారు. చిన్న మంగళాపురం గ్రామంలో ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే వాటర్ ట్యాంక్ తెప్పించి నీటి కొరత నుండి ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమం దొంక.శివ ప్రసాద్, బలగ.విరపునాయుడు, యేన్ని, గౌరినాయుడు, విజయ్ కుమార్, గణేష్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1లో అక్రమాలపై విచారణ చేయాలి?

(మొదటిపేజీ తరువాయి)

ఆ తర్వాతే ఇంటర్వ్యూలు నిర్వహించాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ గురువారం డిమాండ్ చేశారు. గ్రూప్ 1 కోసం సిద్ధమైన అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని కోరారు. డిజిటల్ వాల్యుయేషన్ లో అర్హత సాధించిన 202 మంది అభ్యర్థుల భవిష్యత్తును- అర్హత లేని అధ్యాపకులతో మాన్యువల్ వాల్యుయేషన్ చేయించడం ద్వారా వారి తలరాతలు మారిపోయాయన్నారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దల అవినీతి వలన మాన్యువల్ వాల్యుయేషన్ లో భారీ అవకతవకలు జరిగాయని అభ్యర్థులు అనుమానిస్తున్నారన్నారు. అందుకే డిజిటల్ వాల్యుయేషన్ లో ఇంటర్వ్యూకు అర్హత సాధించిన 202 మంది అభ్యర్థులు మ్యాన్యువల్ వాల్యుయేషన్ లో ఈ 202 మంది అభ్యర్థులు మైయిన్స్ పాస్ అవ్వక ఇంటర్వ్యూకు అర్హత సాధించలేకపోయారా లేకపోతే పెద్దలకు చేతులు తడపకపోవడం వల్ల వారి చేతి రాతలు తారుమారై తలరాతలు మారిపోయాయా? అభ్యర్థుల డిమాండ్ ప్రకారం ఏపీపీఎస్సీ వారు యు.పి.ఎస్.సి. వారితో మరొకసారి వాల్యుయేషన్ చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అభ్యర్థుల నిజమైన ప్రతిభ బయటికి రావాలంటే కచ్చితంగా మూడోసారి వాల్యుయేషన్ యు.పి.ఎస్.సి. వారితో చేయించాలన్నారు. ఏపీ హైకోర్టులో డిజిటల్ వాల్యుయేషన్ ప్రపంచంలోనే ఉత్తమమైందని, ఉత్తమ ఫలితాలు ప్రకటించామని ఎటువంటి పొరపాట్లు జరగలేదని వాదనలు వినిపించిన ప్రభుత్వం - నేడు మ్యాన్యువల్ వాల్యుయేషన్ లో ఇంత భారీగా అవకతవకలు జరిగితే ఇంటర్వ్యూలు ఏ విధంగా నిర్వహిస్తారో సమాధానం చెప్పాలన్నారు. గ్రూప్ 1 జవాబు పత్రాలను వాల్యుయేషన్ చేసే అర్హత డిగ్రీ అధ్యాపకులకు ఉందా? మాన్యువల్ వాల్యుయేషన్ చేసే డిగ్రీ అధ్యాపకులు ఎక్కడ ఏ పేపర్ వాల్యుయేషన్ చేస్తున్నామో వాట్సాప్ లో అందరికీ సమాచారం ఇచ్చిన మాట వాస్తవం కాదా? ఇదేనా గ్రూప్ వన్ అభ్యర్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే విధానం? ఖచ్చితంగా ఇందులో భారీ కుంభకోణం దాగి ఉందని తెలిపారు. ఓసీలకు, బీసీలకు మరియు తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో మెయిన్స్ ఫలితాలు కు ఇంటర్వ్యూకు మధ్య 2 నెలల సమయం తీసుకున్నారు కానీ ఇప్పుడు కేవలం 20 రోజుల్లోనే ఎందుకో గౌతమ్ సవాంగ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 202 మంది అభ్యర్థులకు ఉత్తమ ఉద్యోగం పోయి నిరుద్యోగులుగా మిగిలి పోవాల్సిందేనా? ఎవరో చేసిన తప్పుకు వీరు శిక్ష అనుభవించాలన్నారు. నాలుగు సంవత్సరాల నిరీక్షణ వీరికి నిరాశను మిగులుస్తుందా? సరస్వతీ కటాక్షంతో డిజిటల్ వాల్యుయేషన్ లో అర్హత సాధించినా లక్ష్మీ కటాక్షం లేకపోతే వైసీపీ ప్రభుత్వంలో అర్హత సాధించిన ఉద్యోగాలు పొందలేరని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ లాంటి పెద్ద ఉద్యోగాల ఎంపికలో అవినీతిని చొప్పించి రాబోయే 20, 30 సంవత్సరాలకు అవినీతి బీజం వేసింది వైఎస్ జగన్ సర్కార్ అని అన్నారు. గతంలో ఏపీపీఎస్సీ చైర్మన్ గా ఉన్న పి.ఎస్.ఆర్ ఆంజనేయులు గారు సక్రమంగా పని చేశారని, అభ్యర్థులు విశ్వసిస్తున్నారు కానీ గౌతమ్ చైర్మన్‌గా ఉన్న ఈ సమయంలోనే అవకతవకలు జరిగాయని అనుమానిస్తున్నారన్నారు. గౌతమ్ సవాంగ్‌కి బాధ్యతలు ఇచ్చిన తర్వాతే అన్ని తారుమారయ్యాయని తెలిపారు. సవాంగ్ మెయిన్స్ ఫలితాలు ప్రకటించాక ఇంటర్వ్యూ లకు 2 నెలల సమయం ఎందుకు తీసుకోలేదని, కేవలం 20 రోజుల్లోనే ఎందుకు ఇంత తొందర పడుతున్నారన్నారు. ఇప్పుడు హైకోర్టు వేసవి సెలవుల్లో ఉన్నందున ఎవరు కేసు వేయరనే ఉద్దేశం ఉందా? మీరు నిజమైన అర్హత ప్రతిభ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయాలంటే మూడవసారి యూపీఎస్సీ వారిద్వారా వాల్యుయేషన్ చేయించిన తదుపరి మాత్రమే ఇంటర్వ్యూలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# జగనన్న విద్యాదీవెన కాదది... విద్యార్థుల పాలిట జగనన్న భస్మాసుర హస్తం...

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఓ మహిళా తల్లి తన కుమారులకు జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఎలా తొలగించారో వివరిస్తూ ఆవేదన చెందింది. తన పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడని, ఏడాదికి 75 వేల రూపాయలు ఫీజు అవుతోందని, జగన్ వస్తే మొత్తం ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్తే నమ్మి తమ బిడ్డను ప్రముఖ కాలేజీలో ఇంజనీరింగ్ చేర్పించామని, రెండేళ్ల పాటు వచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తమకు సొంత ఇల్లు ఉందనే కారణాన్ని చూపి తొలగించారని ఆవేదన చెందింది. కాయా కష్టం చేసి ఒక ఇల్లు కట్టుకోవడం తాము చేసిన పాపమా అని, ఇల్లు చూస్తున్నారు కానీ ఇంట్లో బాధలను, కష్టాలను మాత్రం జగన్ ప్రభుత్వం చూడట్లేదని వాపోయారు. పెద్ద కొడుక్కి మరో రెండేళ్లకు ఒకటిన్నర లక్ష ఫీజు కట్టాలని, రెండో కొడుక్కి ఇంజనీరింగ్ అంటే ఇష్టం ఉన్నా కూడా చేర్పించలేక డిగ్రీ చేర్చాల్సి వచ్చిందని ఆ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

గతంలో రేషన్ కార్డు ఆధారంగా, ఇన్ కం సర్టిఫికేట్ ఆధారంగా ఫీజు రీయింబర్స్ మెంట్‌ను మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని, చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక పెరిగిన ఫీజులకు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోయినా వైఎస్ఆర్ విధానాల్లో మార్పులు తేలేదని, కానీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన తండ్రి ఆశయాలకు తూట్లు పొడుస్తూ రకరకాల కారణాలు చూపి ఫీజు రీయింబర్స్ మెంట్ ఎత్తేశారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. పీజీ చదివే విద్యార్థులకు కూడా పూర్తిగా ఫీజు రీయింబర్స్ మెంట్ ఎత్తేశారని, ఎత్తేసిన పథకానికి జగనన్న విద్యా దీవెన అని పేరు పెట్టారని, అసలు ఇది దీవెన కాదని విద్యార్థుల నెత్తిన జగనన్న భస్మాసుర హస్తం అని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఎద్దేవా చేసారు.

పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించి జనసేన పార్టీకి అవకా శం కల్పించాలని, పవనన్న ప్రభుత్వంలో విద్యార్థుల విషయంలో ఇలాంటి దుర్మార్గ చర్యలు ఉండవని, విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి సుభిక్షం గా చూస్తారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి ఎమ్మెల్యే "జనసేనాని" ఉండాలని జనసైనికుల కోరిక

- లక్ష ఓట్ల మెజారిటీతో గిఫ్ట్‌గా ఇస్తాం
- తిరుపతి జనసేన పట్టణ కమిటీ మహోత్సవంలో నూతన కార్యవర్గం వెల్లడి
- తిరుపతి జనసేన నాయకులు



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి సమక్షంలో బాబ్జి, రాజేష్ యాదవ్, మనస్వామి మనోజ్, కిషోర్, సాయి దేవ్‌లతో కలిసి ఘనంగా జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, నూతన కమిటీ సభ్యులు, జనసైనికులు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 2024 తిరుపతి అసెంబ్లీ ఎన్నికల్లో తమ జనసేనాని పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే లక్ష ఓట్ల మెజారిటీతో జనసేనానిని గెలిపించుకుంటామని తిరుపతి నగర నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఇంఛార్జ్ కిరణ్ రాయల్ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు దిశానిర్దేశం ఇచ్చారు. జనసైనికులు ఓ సంద్రాన్ని తలపించే విధంగా పాల్గొని కాబోయే సీఎం పవన్ అని నినాదాలు చేశారు. రాష్ట్ర పాలక పార్టీ ప్రజా ప్రతినిధులు జనసేనపై చేస్తున్న మాటల దాడిని ముక్త కంఠంతో ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ ప్రారంభం ముందు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా బాలాజీ కాలనీలోని లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం చేరుకొని సభ ప్రారంభించారు.

## పైల సాయి ధనుష్‌కు అరుదైన గౌరవం



**విశాఖపట్నం (జనస్వరం) :** విజయనగరం జిల్లాలోని లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న జనసేన పార్టీ భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ సభ్యుడు, పార్టీ యాక్టివ్ మెంబర్ పైల సాయి ధనుష్‌కు ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అద్వర్యంలో "క్యాంపు"కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున ఎంపిక అయ్యాడు. ధనుష్ మాట్లాడుతూ ఈ "నేషనల్ ఇంటీగ్రేషన్" క్యాంప్ లో 13 రాష్ట్రాల నుండి 10 మందిని ఎంపిక చేశారు. అందులో ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికవ్వడం గర్వంగా ఉందన్నారు. తన ప్రతిభకు గుర్తుపుగా చివరి రోజున ఒక సర్టిఫికేట్, జ్ఞాపికను భారత ప్రభుత్వం వారు అందించారు. మొదటి నుండి పవన్ కళ్యాణ్ భావజాలాన్ని నింపుకొని ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తానన్నారు.

# కోనసీమ అల్లర్లు యాదృచ్ఛికం కాదు.. వైసీపీ మాస్టర్ ప్లాన్




- **కోనసీమలో కులాల కలయికతో వైసీపీకి వెన్నులో వణుకు**
- **రాష్ట్రంలో ఏ రెండు కులాలు కలసినా వైసీపీ పీఠాలు కదిలిపోతాయి**
- **కాపు, ఎస్సీ, ఎస్టీ, శెట్టిబలిజలు జనసేన వైపే**
- **వైసీపీ పునాదులు కదలుతున్నాయనే అల్లర్ల కుట్ర**
- **అధికార పార్టీ రాజకీయ క్రీడకు ఎస్సీ, బీసీలనే బలిచేస్తోంది**
- **జగన్ రెడ్డి కుట్రలు దళితులకు అర్ధమవుతున్నాయి**
- **వైసీపీ వచ్చాక దళితుల మీద అత్యాచారాలు, హత్యలు దాడులు పెరిగాయి**
- **కోనసీమలో అన్ని కులాలు జనసేనకు మద్దతిస్తున్నాయి**
- **కలసి ఉన్న కులాల్ని విడదీయడానికే అల్లర్ల సృష్టి**
- **శెట్టి బలిజ సోదరులపై వైసీపీ నాయకుల వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి**
- **జనసేన ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్**

**విజయవాడ, (జనస్వరం) :** కోనసీమ అల్లర్లు యాదృచ్ఛికంగా జరిగినవి కాదని, రాజకీయ లబ్ధి కోసం వైసీపీ గీసిన మాస్టర్ ప్లాన్ లో భాగంగా జరిగినవేనని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ ఆరోపించారు. కోనసీమలో ఏర్పడిన ప్రత్యేక రాజకీయ పరిస్థితులతో వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిందన్నారు. కాపు, శెట్టిబలిజలతో పాటు ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు ఒక రాజకీయ సమూహంగా జనసేన వైపు మొగ్గుచూపడాన్ని అధికార పార్టీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. వైసీపీ పునాదులు కదులుతున్న నేపథ్యంలోనే ఈ అరాచకపు క్రీడకు నాంది పలికిందన్నారు. ప్రశాంతంగా ఉండే కోనసీమ ప్రాంతంలో అన్నదమ్ముల్లా ఉండే కులాల మధ్య చిచ్చుపెట్టి తద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ నాయకులు పన్నిన కుట్రను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జగన్ రెడ్డి రాజకీయలబ్ధి కోసం ఎస్సీ మంత్రి, బీసీ ఎమ్మెల్యే ఇళ్లు తగులబెట్టించారనీ, వారి రాజకీయాల కోసం ఎస్సీలు, బీసీలనే బలిచేశారని మండిపడ్డారు. ఘటనపై ఇంత వరకు ముఖ్యమంత్రి నుంచి కనీస స్పందన లేకపోవడం ప్రభుత్వం దీన్ని ఎంత తేలిగ్గా తీసుకుందన్న విషయం అర్ధమవుతోందన్నారు. ఆదివారం విజయవాడలో పార్టీ అధికార ప్రతినిధులు పోతిన వెంకట మహేష్, డాక్టర్ గౌతంరాజ్, విజయ్ శేఖర్ లతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులు వైసీపీ నుంచి రోజు రోజుకీ దూరమవుతున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో దళితుల కోసం అది చేస్తాం.. ఇది చేస్తాం.. గొప్పగా పరిపాలిస్తాం.. సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించి, దళితుల్ని దగా చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం మీద నమ్మకం పోయేలా చేశాయన్నారు. కోనసీమ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు ఆది నుంచి ఒక ప్రత్యేకమైన క్యారెక్టర్ ఉంటుందని తెలిపారు. అంతా చదువుకుని ఒక నిర్ధిష్టమైన ఆలోచనా విధానంతో మారుతున్న సామాజిక రాజకీయ పరిస్థితులు చక్కగా అర్ధం చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. జగన్ రెడ్డి చేసిన కుట్రల్ని వారంతా అర్ధం చేసుకున్నారు. వైసీపీకి, జగన్ రెడ్డికి వారంతా దూరంగా జరుగుతున్న పరిస్థితుల్లో కులాల మధ్య చిచ్చుపెట్టి వారిని విచ్ఛిన్నం చేయాలన్న ఆలోచనతో కోనసీమ ప్రాంతంలో అల్లర్లు సృష్టించారని తెలిపారు.

**- జగన్ రెడ్డి పాలనలో దళితులకు ఒరిగిందేమీ లేదు**

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద హత్యాచారాలు, దాడులు చాలా తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయి. డాక్టర్ సుధాకర్ ఉదంతం నుంచి చీరాల ఎడిచర్ల కిరణ్ హత్య కేసు, సీతానగరం శిరోముండనం కేసు, గుంటూరు రమ్య హత్య కేసు, రేపల్లి దళిత మహిళ సామూహిక అత్యాచారం, కొద్ది రోజుల క్రితం సాక్ష్యాత్తు వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఒక దళిత యువకుడ్ని హత్య చేసి తన కారులోనే వేసుకుని తల్లిదండ్రులకు అప్పచెప్పిన పరిస్థితి. ఇలాంటి భయాందోళనకరమైన పరిస్థితుల్లో జగన్ రెడ్డి వల్ల దళితులకు ఒరిగిందేమీ లేకపోగా వారి కుట్ర, మోసాలకు బలి చేస్తున్నారని అర్ధమయిందన్నారు. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారన్న విషయం దళిత యువత తెలుసుకుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల సంక్షేమం కోసం ఉన్న అనేక పథకాల్ని నాశనం చేసిందని తెలియజేశారు. విద్యోన్నతి పథకం, విదేశీ విద్యోన్నతి పథకం, బెస్ట్ ఎవాలిబుల్ స్కీమ్ పథకం, ల్యాండ్ పర్చేజింగ్ పథకం, ఇళ్ల పట్టాలు ఆశ చూపి ఎస్సీ, ఎస్టీల ఆదీనంలో ఉన్న అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకోవడం లాంటి చర్యలకు పాల్పడిరదన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉండే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉన్న స్కీములను మెమో నంబర్ 1-2,1-3 ద్వారా రద్దు చేయడం జరిగింది. వైసీపీ మోసపూరిత వైఖరి దళిత యువతకు అర్ధం అవుతోందన్నారు.

**- ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన ఎదిగింది**

ఇలాంటి పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు అన్ని వెనుకబడిన వర్గాలు రాష్ట్రంలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారంతా జనసేన పార్టీ వైపు చూస్తున్నారు. కోనసీమలో ఈ కులాలన్నీ జనసేన వైపు చూస్తుండడంతో జగన్ రెడ్డికి ఈర్ష్య మొదల్కెంది. ఎలాగైనా అక్కడ విధ్వంసం సృష్టించి, కులాల మధ్య చిచ్చు పెడితే వారు ఒకరిని ఒకరు కొట్టుకుంటూ కలవకుండా ఉండేలా చేస్తేనే జనసేన బలహీనపడుతుందన్న కుట్ర పూరిత వైఖరితోనే కోనసీమ ప్రాంతంలో అల్లర్లు సృష్టించారు.

**- సజ్జల స్క్రిప్ట్ నే హెూంమంత్రి చదువుతున్నారు**

వైసీపీ నాయకులు అమాయకుల్కెన శెట్టిబలిజ కులాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకర రీతిలో, సమాజం సిగ్గుపడే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. తాగి ఉన్నారనీ, గంజాయి మత్తులో ఉన్నారని అంటూ వారు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమన్నారు. ఈ వ్యాఖ్యల్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలియజేశారు. ఈ వ్యాఖ్యల లక్ష్యం కూడా శెట్టిబలిజలు, ఎస్సీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలి. ఆ రెండు కులాలు కలవకూడదు. ఒక రాజకీయ శక్తిగా ఎదగకూడదన్నదే. మీ కుట్రలు తెలుసుకోలేకపోవానికి ప్రజలు అమాయకులా? అల్లర్లు జరిగిన వెంటనే హెూంమంత్రి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. జనసేన నాయకులు అల్లర్లు సృష్టించారని చెబుతున్నారని, ఇంతకీ పోలీస్ వ్యవస్థ గానీ, నిఘా వ్యవస్థ గాని జనసేన పార్టీ చేతుల్లో ఉన్నాయా? హెూంమంత్రికి కనీస అవగాహన ఉండాలిగా? నిరసనకారులు మంత్రి ఇల్లు తగులబెట్టడానికి వెళ్తే పోలీసులు నియంత్రించలేరా? రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అంత బలహీనంగా ఉందా? ఆ సంఘటన జరగడానికి ముందు రోజు కోనసీమ సాధన సమితి పేరుతో 500 మంది సమావేశం ఏర్పాటు చేస్తే నిఘా వర్గాలకు సమాచారం లేదా? ఎవరి చెవుల్లో పూలు పెట్టాలనుకుంటున్నారంటూ ప్రశ్నలా వర్షం కురిపించారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్‌ని హెూంమంత్రి మీడియా ముందు చదువుతారని తెలిపారు. ఆమెకు పోలీస్ వ్యవస్థ మీద ఏ మాత్రం పట్టు ఉండదని, జనసేన పార్టీని తిట్టి, నిందలు వేస్తే ముఖ్యమంత్రి మిమ్మల్ని మెచ్చుకుంటారా అని ఘాటుగా ప్రశ్నించారు.

**- గొడవను ప్రభుత్వం తేలిగ్గా తీసుకుంది**

కులాల్ని కలిపే ఆలోచనా విధానం జనసేన ప్రధాన సిద్ధాంతం. కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణంతో పవన్ కళ్యాణ్ నికార్సయిన రాజకీయాలు చేస్తున్నారని, కోనసీమ ప్రాంతంలలో ప్రజలంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో నివసించాలని జనసేన పార్టీ కోరుకుంటోందని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు గుండెల నిండా నింపుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు. దళిత యువత కోసం ఒక నిబద్ధతతో కూడిన ప్రణాళిక ఉన్న ఏకైక నాయకుడు ఆయన. అన్నిజిల్లాలతో పాటు కోనసీమకు బాబాసాహెబ్ పేరు పెట్టవచ్చు కదా? ఇప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఇదంతా వైసీపీ మాస్టర్ ప్లాన్ లో భాగమన్నారు. కులాల మధ్య అలజడి సృష్టించాలన్నారు. నేరాలు, ఘోరాలు చేసి విధ్వంసాలు సృష్టించి వాటిని జనసేనకు ఆపాదించే ప్రతయ్నం చేస్తే చూస్తూ ఊరికునేది లేదు. ప్రజాక్షేత్రంలో మీకు బుద్ధి చెబుతామన్నారు. జనసేన పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా వద్దని ఎక్కడా చెప్పలేదని, మా పార్టీ నాయకులు ఆ పేరు కోసం నిరసన దీక్షలు కూడా చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో సున్నితమైన అంశాన్ని ప్రజల మధ్య సానుకూల పరిస్థితులు కల్పించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యతను మాత్రమే శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వానికి గుర్తు చేశారన్నారు.

**- సీఎం, డీజీపీ ఎందుకు స్పందించలేదు - పోతిన వెంకట మహేష్**

పార్టీ అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ.. కోనసీమ అల్లర్ల ఘటన మీద దావోస్ పర్యటనలో ఉన్న జగన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని సూటిగా ప్రశ్నించారు. ప్రపంచంలో ఏ మూల నుంచి అయినా వీడియో సందేశం పంపితే రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడగలిగే వారు. నియంత్రించగలిగే వారు. జగన్ రెడ్డి ఆ ప్రయత్నం చేయకపోవడాన్ని ఆ పార్టీ కుట్రగానే భావిస్తున్నామన్నారు. కోనసీమలో అల్లర్లు సృష్టించి తద్వారా ఆ ప్రాంతంలో కులాల మధ్య చిచ్చు పెట్టి అత్యధిక సీట్లు సాధించాలన్న రాజకీయ కుట్ర దాగి ఉండబట్టే ముఖ్యమంత్రి స్పందించలేదన్నారు. ఇంతపెద్ద ఘటన జరిగితే కనీసం డీజీపీ కూడా స్పందించలేదు. ప్రజలు సంయమనం పాటించాలని చెప్పలేద, ఈ ఘటన మొత్తానికి సూత్రదారులు, పాత్రదారులు జగన్ రెడ్డి, సజ్జల, వైసీపీ నాయకులు, కార్యకర్తలే. కులాల మధ్య చిచ్చుపెట్టి ఎంత కాలం రాజకీయ లబ్ధి పొందుతారు? వైసీపీ కుట్రల్ని ప్రజలు గ్రహించాలి. మొదట మూడు రాజధానుల పేరిట ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. అమరావతి రాజధాని పేరిట కులాల మధ్య చిచ్చుపెట్టారు. దానికి కొనసాగింపే కోనసీమ ఘటన. జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించకుంటే ప్రజాస్వామ్య వాదులంతా తిరగబడతారని, మీకు చిత్తశుద్ధి ఉంటే సామాజిక న్యాయభేరి యాత్రను అమలాపురం ఎందుకు మళ్లించలేదని, ఉద్రికత్తతలు తగ్గించే ప్రయత్నం ఎందుకు చేయలేదని, పదే పదే తిరుమల వెళ్లి అక్కడ రాజకీయాలు మాట్లాడుతూ క్షేత్ర పవిత్రతను అపవిత్రం చేస్తున్న మంత్రి రోజా హిందువులకు క్షమాపణలు చెప్పాలన్నారు. దావోస్ పర్యటన జగన్ రెడ్డి కుటుంబ పర్యటన దావోస్ పర్యటన రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టింది కాదు. అది జగన్ రెడ్డి కుటుంబ పర్యటన అని అన్నారు. అందుకే ఆయన సతీసమేతంగా వెళ్లారు. గతంలో సతీసమేతంగా ఎప్పుడ్కెనా ఎక్కడికైనా వచ్చారా? జగన్ రెడ్డి కుటుంబ వ్యాపార విస్తరణకు ఉపయోగించుకుంటున్న టూర్ ఇది. సండూర్ పవర్స్, భారతీ సిమెంట్స్ వ్యాపార విస్థరణకే దావోస్ పర్యటన. ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు తేవడానికి ఏ మాత్రం కాదు. రెండు లక్షల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతే ఆపలేని ముఖ్యమంత్రి దావోస్ నుంచి పెట్టుబడులు తెస్తామంటే ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు.

**కోనసీమ అల్లర్లపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరపాలి - డాక్టర్ పాకనాటి గౌతంరాజ్**

మరో అధికార ప్రతినిధి పాకనాటి గౌతంరాజ్ మాట్లాడుతూ.. కోనసీమ అల్లర్ల కుట్రకు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే బీజం పడిరది. పవన్ కళ్యాణ్ వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వం అనడంతో అధికారానికి దూరమవ్వాల్సి వస్తుందన్న భయంతోనే ఇలాంటి కుట్ర పన్నారు. సీబీఐ కోర్టులు, కార్యాలయాల్లో కూర్చున్నప్పుడు పాత కేసు ఫైల్స్ బాగా చదివి నెత్తికి ఎక్కించుకుని దాన్ని కోనసీమ జిల్లాల్లో అమలు పరిచారు. అల్లర్లు సృష్టించి దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును వాడుకునే స్థాయి నీచమైన రాజకీయం వైసీపీ మాత్రమే చేసింది. అసలు కోనసీమలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా పేరు పెట్టేందుకు వైసీపీ అనుకూలమా? వ్యతిరేకమా? దీనిపై ముందుగా వైసీపీ స్పష్టత ఇవ్వాలి. విధ్వేషాలు రేపింది కోనసీమ సాధన సమితిలో ఉన్న వైసీపీ నాయకులే. అల్లర్ల వెనుక జనసేన ఉందని భావిస్తే విచారణ త్వరగా పూర్తి చేయొచ్చుగా. స్థానిక పోలీసుల మీద జనసేనకు నమ్మకం లేదు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ కమిషన్ వేసి విచారణ జరపాలి. స్థానిక పోలీసుల సాయంతో మా కార్యకర్తల మీద తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలని చూస్తే జనసేన చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

**- దళితుల రాజ్యాధికారం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం- బేతపూడి విజయ్ శేఖర్**

రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్ మాట్లాడుతూ.. అమలాపురం అల్లర్ల వెనుక ప్రభుత్వ ఉద్దేశ పూర్వక కుట్ర చేసింది. వైసీపీకి సంప్రదాయ బద్దంగా వస్తున్న ఓటు ఈ మూడేళ్ల కాలంలో దూరమైపోయింది. ఉన్న సంక్షేమ పథకాలు రద్దు చేయడం.

సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లిం చడంతో యువత పవన్ కళ్యాణ్‌కి దగ్గరవ్వడం మొదల య్యింది. ఆ భయంతోనే కోనసీమ జిల్లాల్లో విధ్వేషాలు రెచ్చగొట్టి కుటిల రాజకీయ క్రీడకు ఈ ప్రభుత్వం తెరతీ సింది. దళితుల రాజ్యాధికార పవన్ కళ్యాణ్ తోనే సాధ్య మన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

# మైపాడు రోడ్డుని ఆధునీకరించి చిల్డ్రెన్స్ పార్క్ ఏర్పాటు చేస్తాం

**- పవనన్న ప్రజాబాటలో ప్రజలకు హామీ ఇచ్చిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీకి అవకాశం కల్పిస్తే నగరంలో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి చేస్తామన్నారు ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి. రెండు వారాలుగా మండుటెండను సైతం లెక్క చేయకుండా ఒక్క 3వ డివిజన్ లోనే ఒక్క ఇల్లు కూడా వదలకుండా ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలను పలుకరించి సమస్యల అధ్యయనం చేస్తున్న పవనన్న ప్రజాబాట 14వ రోజుకి చేరింది. సోమవారం మైపాడు రోడ్డు అరవింద్ నగర్ లోని పలు విధుల్లో ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డికి ప్రజలు తమ సమస్యలను ఏకరువుపెట్టారు. ప్రతి సమస్యని తన పుస్తకంలో వాసుకున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి తమ పరిధిలో పూర్తి చేయగలిగే చిన్న సమస్యలను తామే పరిష్కరిస్తామని, మిగిలిన వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చేస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ 14 రోజులుగా 3వ డివిజన్లో పవనన్న ప్రజాబాట చేస్తున్నామని, మరో వారం రోజుల పాటు కూడా తిరిగితే 3వ డివిజన్ పూర్తవుతుందని, నెల్లూరు సిటీ నియోజవర్గంలో 28 డివిజన్లు మొత్తం పవనన్న ప్రజాబాట ద్వారా తిరగడానికి సంవత్సరం పట్టినా, 400 రోజులు పట్టినా ఫర్వాలేదని, కానీ ఖచ్చితంగా ప్రతి ఇంటికి ప్రతి కుటుంబాన్ని స్వయంగా పలుకరించి సమస్యలు తెలుసుకుంటా అని అన్నారు. రెండు వారాల్లో 3వ డివిజన్ లోని మైపాడు రోడ్డు పరిసర ప్రాంతాలైన కిసాన్ నగర్, ప్రశాంతి నగర్, మధురా నగర్, సింహపురి కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ, అరవింద్ నగర్, ఇలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో సమస్య తిష్ట వేసి ఉందన్నారు. ప్రతి ఇంటి నుండి రకరకాల పన్నులు కట్టించుకుంటున్న ప్రభుత్వం ఇక్కడ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ప్రధాన మైపాడు రోడ్డు మొదలు, లింకు రోడ్డులు అధ్వాన్నంగా ఉన్నాయని, కాలువలు, డ్రైనేజీ నిర్వహణ సరిగ్గా లేనట్లు గుర్తించామన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జనసేన పార్టీని గెలిపించాలని, పవన్ కళ్యాణ్‌కి అవకాశం కల్పించాలని పవనన్న ప్రజాబాట ద్వారా ప్రతి కుటుంబాన్ని కోరుతున్నామన్నారు. జనసేన పార్టీకి అవకాశం కల్పిస్తే నెల్లూరు సిటీలో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని, ఇప్పుడు తాము అధ్యయనం చేసిన 3వ డివిజన్లో ప్రధాన మైపాడు రోడ్డుతో సహా లింకు రోడ్లన్నీ ఆధునీకరిస్తామని, ఈ ప్రాంత ప్రజలకు అనువుగా, ఆహ్లాదంగా, దగ్గరగా ఉండేలా చిల్డ్రెన్స్ పార్కు తరహాలో పెద్ద పార్కుని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి అభివృద్ధిపరుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ




**రొద్దం, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతుల సంక్షేమ ఆశయ సాధన కోసం చేస్తున్న జనసేన రైతు భరోసయాత్రను ప్రజల్లోకి తీసుకువెళ్ళే దిశగా ఆటో స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, రొద్దం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంగాధర సహకారంతో రొద్దం మండల జనసైనికుల ఆధ్వర్యంలో ఈరోజున మండలంలోని కలిపి గ్రామ పంచాయితీ, మరువపల్లి, కలిపి, శేషపురం, బుదిపల్లి, చోలేమర్రి పెద్ద మంతురు పంచాయితీ పెద్దమం తురు, పీ.రోప్పాలు, పీ.కొత్తపల్లి, లోచర్ల తదితర గ్రామాల్లో పర్యటించి పోస్టర్ల ను అతికించి అక్కడున్న ప్రజలతో మమేకమై వారికి జనసేనాని పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి రైతుభరోసా యాత్ర గురుంచి వివరించారు. అలాగే గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాధర్, మండల నాయకులు గంగాధర్, సోమశేఖర్ లోచర్ల మారుతీ, బాలాజీ, అరుణ్ కుమార్, బుచర్ల శీను, రెడ్డిపల్లి వెంకటేష్, మేపూర్లపల్లి గిరీష్, డీ.రంగాపురం సోమశే ఖర్, మధు, జగదీష్, చోలేమెరి వెంకటేష్, గబ్బర్ సింగ్ నగేష్, అనిల్, నల్లూ రునరసింహ మూర్తి, కలిపి పంచాయతీ నాగభూషణ, మూర్తి, ఓబులేష్, తిరు పతి, వివేక్, రాఘవేంద్ర రావు, చిన్నమంతురు హరీష్, ప్రసాద్, అభి, చిరు, రామాంజి, విజయ్, చేరకూరు చలపతి, వెంకటేష్, ముత్యాలప్ప, నవీన్, ఆది, హరినాథ్, కొత్తపల్లి రామాంజి, అనిల్, నరసింహామూర్తి, రొద్దం గంగాధర్, చంద్ర, పవన్,మూర్తి పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవడమే జనసేన లక్ష్యం



**ఎమ్మిగనూరు (జనస్వరం) :** రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర గురించి అవగాహన కల్పించే కార్యక్ర మంలో భాగంగా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, ప్రధాన కార్యదర్శి బజారి మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకోవడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని అందులో భాగంగా జనసేన అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల మంది కౌలు రైతులకు రూ.30 కోట్లు సహాయాన్ని అందించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కోవాలని అప్పుల బాధ తట్టుకోలేక చనిపోయిన కౌలు రైతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, కరణం రవి, రమేష్, కోటేకల్ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## కాపు జేఏసీ నాయకులు దాసరి రాముకి ఘన సత్కారం



**పత్తికొండ, (జనస్వరం) :** పత్తికొండ నియోజకవర్గం జనసేన నాయకులు రాజ శేఖర్ నిస్వార్థ జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కాపు జేఏసీ దక్షిణ భారత నాయకులు దాసరి రాముని, అనంతపు రం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠని జనసేన శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కాపు నాయకులు దాసరి రాము మాట్లాడుతూ అనునిత్యం పేద, బడుగు బలహీన వర్గాల కోసం పరితపించే జనసేనాని పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమ ంత్రిగా చేసుకొని పీడిత వర్గాలకు రాజ్యాధికారం అందించేలా కాపు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఐక్యమత్యంతో కృషి చేయాలని వ్యాఖ్యానించారు. జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి పదంలో ముందడుగు వేయాలంటే కచ్చితంగా నిస్వార్థ నాయకుడైన పవన్ కళ్యాణ్‌ని 2024లో ముఖ్యమంత్రిగా చేసుకుని తీరాల్సిందే అని, అంతవరకూ నిస్వార్థ జనసైనికులు అందరూ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పోరాటాలు చేస్తూ ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం దివాళా తీయడం ఖాయం

**చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత**



**మదనపల్లి (జనస్వరం) :** ఒక కుటుంబం గానీ, ప్రభుత్వం గానీ ఆదాయానికి మించి అప్పులు చేస్తే ఆ కుటుంబం లేదా ఆ ప్రభు త్వం దివాళా తీయడం ఖాయమని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిస్థితి ఇలాగే ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు 2022-23 కి గానీ కేటాయించిన బహిరంగ మార్కెట్‌లో రుణ సదుపాయాన్ని జగన్ సర్కార్ మొత్తం సంవత్సరంలో మూడో వంతు ఈ ఒక్క మే నెలలోనే తెచ్చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి మనకు కేంద్రం రూ.28,000 కోట్ల అవకాశం ఇచ్చింది. అంటే నెలకి రూ. 2,300 కోట్లు కానీ మన ప్రభుత్వం ఈ నెలలో 9,500 కోట్లు ఇప్పటికే తెచ్చేసింది. ఇంకోరకంగా చెప్పాలి అంటే రాష్ట్ర పన్ను, పన్నేతర ఆదాయం కంటే రుణం అధికం అన్నమాట. 2022-23 ఆర్థిక సంవత్సరానికి మన నెలసరి ఆదాయం రూ. 8,511 కోట్లు ఇది వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పిన లెక్క. దీని ప్రకారం మనం ఆదాయం కంటే అప్పులు ఎక్కువ తెచ్చుకుంటున్నాం. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అవసరం కానీ మితి మీరిన సంక్షేమం అత్యంత ప్రమాదం. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దయచేసి అప్పుల కుప్ప చేయొద్దు ఆర్థిక క్రమశిక్షణ పాటించండి. ఇలా అనాలోచిత రుణ సేకరణను జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## రైతుల ఆత్మహత్యల నివారణలో ప్రభుత్వం విఫలమైంది

**గుంతకల్ జనసేన నాయకులు**



**గుంతకల్ (జనస్వరం) :** గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేనాని పవన్ కళ్యాణ్ చేపట్టిన "కౌలురైతు భరోసా యాత్ర"ను క్షేత్ర స్థాయిలో తెలియజేయడానికి టీమ్ పిడికిలి వారు తయారు చేయించిన గోడ పత్రికలను గుంతకల్ పట్టణం 60 అడుగుల రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, సంయుక్త కార్యదర్శి ఆరికేరి జీవన్ కుమార్ సమక్షంలో ఆవిష్కరించిన తర్వాత వివిధ కూడలిలోను, ఆటోలకు అతికించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జనసేన కౌలురైతు భరోసా యాత్రలో మా అధినేత ప్రపంచానికి తెలియజేసి ఆదుకున్న రైతుల్లో ఏ ఒకరైన ఆత్మహత్య చేసుకోలేదని నిరూపించే దమ్ము మీకు ఉందా అని సీబీఐ దత్తపుత్రుడు కి సవాల్ విసిరారు. అసలు జనసేన పార్టీ రైతులను ఆదుకోవడం ఈ ప్రభుత్వానికి ఎందుకు ఇష్టం లేదు మాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం సహాయం చేయదు, మమ్మల్ని సహాయం చేయనివ్వరని ప్రశ్నించారు. జనసేన లక్ష్యం ఒకటే అన్నం పెట్టే రైతన్న రాజు కావాలనే ఆలోచనతో రైతులకు మద్దతుగా మా నాయకుడు పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర ఏర్పాటు చేశారు. అలాంటి నాయకుడి ఆశయ సాధనలో భాగం అవ్వడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సోహెల్ జనసైనికులు, నాయకులు బోయ సురేష్, పాండు కుమార్, హెన్రీ పాల్, విజయ్ కుమార్, బోయ వీరేష్, జిలాన్, ఆటో రామకృష్ణ, రమేష్ రాజ్, రాజు, వెంకటేష్, సత్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ



**విజయవాడ, (జనస్వరం) :** శ్రీ ఆంజనేయ బృందావన్ ఫ్రెండ్ సర్కిల్, విల్లా. వీర్రాజు ఆధ్వర్యంలో కోతి బొమ్మ సెంటర్ వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 200 మందికి చీరల పంపిణీ 1000 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ప్రముఖ న్యాయవాది పిల్ల. శ్రీనివాస రావు ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ, టీడీపీ నాయకులు కొప్పుల.గంగా, జనసేన పార్టీ నాయకులు రెడ్డిపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వీర్రాజు మిరప బృందం ఆధ్వర్యంలో అన్ని దైవ కార్యక్రమాలను స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో అందరికీ ఆదర్శంగా చేస్తున్నారని వీరికి సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని మహేష్ తెలియజేశారు.

## సిబిఐ దత్తపుత్రుడికి పామర్రు నియోజకవర్గం జనసేన నాయకుల సవాల్



**పామర్రు (జనస్వరం) :** జనసైనికులు రాజా మైలవరపు టీం పిడికిలి వారు వితరణ చేసిన, జనసేన పార్టీ రైతు భరోసా యాత్ర గూర్చి, రైతులు పండించిన పంటకు లాభసాటి ధర గూర్చిన ఆటో స్టికర్లు, గోడ ప్రతులు ఆవిష్కరించారు. కృష్ణా జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పచ్చిగళ్ళ సుధీర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి తాడిశెట్టి నరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన కౌలు రైతుల కుటుంబాలను జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదుకుంటుంటే, ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతుంది. మేము సహాయం చేస్తున్న వారు కౌలు రైతులు కాదని వైసీపీ నాయకులకు, సిబిఐ దత్త పుత్రుడికి నిరూపించే దమ్ముందా అని సవాల్ విసిరారు. రాపర్ల ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు, నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు పంచకర్ల సందీప్, ఎర్రంశెట్టి వీరాస్వామి జనసైనికులు పాల్గొన్నారు.

## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు విడుదల



**పాలకొండ (జనస్వరం) :** టీమ్ పిడికిలి ప్రోజెక్టు రెండులో భాగంగా సీబీఐ దత్తపుత్రుడుకి జనసేన సవాల్, జనసేన లక్ష్యం "అన్నం పెట్టే రైతన్న రాజు కావాలి" అంటూ నినాదాలు ఇస్తూ ఆటోలకు, గోడలకు పోస్టర్‌లను అతికించారు. పట్టణంలో జనసైనికులు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర గురించి ఆటోలో ఉన్న ప్రయాణికులకు అవగాహన కలిగించారు. అనంతరం నియోజకవర్గ నాయకులు పోరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్, గొర్ల మన్మధ, కడగల హరికృష్ణ రానున్న రోజుల్లో పాలకొండ నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో జనసేన మరింత బలాన్ని చేకూర్చాలని జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు టీమ్ పిడికిలి ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కళ్యాణ్, గణేష్, లోకేష్, సాయి, పవన్, శ్రీకాంత్, రాంబాబు, దుర్గ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## టీం పిడికిలి పోస్టర్లను ఆవిష్కరణ

**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గ కేంద్రంలో టీమ్ పిడికిలి ప్రోజెక్టు రెండులో భాగంగా సీబీఐ దత్తపుత్రుడుకి జనసేన సవాల్, జనసేన లక్ష్యం అన్నం పెట్టే రైతన్న రాజు కావాలంటూ నినాదాలు ఇస్తూ ఆటోలకు, గోడలకు పోస్టర్‌లను అతికించారు. పట్టణంలో జనసైనికులు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర గురించి ఆటోలో ఉన్న ప్రయాణికులకు అవగాహన కలిగించారు. అనంతరం నియోజకవర్గ నాయకులు పోరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్, గొర్ల మన్మధ, కడగల హరికృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాలకొండ నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో జనసేన పార్టీ మరింత బలాన్ని చేకూర్చాలని జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు టీమ్ పిడికిలి ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కళ్యాణ్, గణేష్, లోకేష్, సాయి, పవన్, శ్రీకాంత్, రాంబాబు, దుర్గ, ప్రభు పాల్గొన్నారు.

## జనసేనపార్టీలో యువకులు చేరిక



**చేబ్రోలు, (జనస్వరం) :** గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, మండల కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ, వైసీపీ పార్టీలనుండి భారీగా జనసేన పార్టీలోకి చేరారు. ప్రముఖ న్యాయవది గేర సత్తయ్య, రిటైర్డ్ కానిస్టేబుల్ జయరాం, ఫణి కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ, టీడీపీ తరుపున జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలోకి యువత చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి మేకల రామయ్య, చేబ్రోలు మండల ఉప అధ్యక్షులు నారిశెట్టి కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు, జనసైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలో గడపగడపకు జనసేన కార్యక్రమం

**ఆలూరు, (జనస్వరం) :** గడపగడపకు జనసేన కార్యక్రమంలో భాగంగా ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్లు వెంకప్ప ఆదేశాల మేరకు జనసేన నాయకులు దేవనకొండ మండలంలోని పల్లెదొడ్డి, గద్దేరాళ్ళ, కప్పట్రాల, జిల్లెబుడకల, ఓబులాపురం, కరివేముల గ్రామల్లో పర్యటించారు. గ్రామాల్లోని మహిళలు, పెద్దలు, యువతీయువకులకు జనసేన పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసాలో భాగంగా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకునేందుకు సొంత డబ్బులను వెచ్చించి ఒక్కో కుటుంబానికి రూ. 1 లక్ష సాయం చేశారని వివరించారు. జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ తెర్నేకల్లు వెంకప్ప ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అతివల చదువు – అవనికి వెలుగు" కార్యక్రమం గురించి వివరించారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీకి ఓటు వేయలని ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆంథోబి, బడేసాబ్, మహేష్, నరసింహ, చంద్ర, రాజు, అంపయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ భేరీ కాదు "అన్యాయ భేరీ"

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు మోసపోయామని బాధపడుతున్నారు
- ఏ వర్గానికి న్యాయం చేశారని ఈ బస్సు యాత్ర
- ప్రజా స్పందన కరువైంది
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ పాలన ఒక చీకటి యుగం
- జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిన "సామాజిక న్యాయ భేరీ"పై జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా విజయవాడలోని తన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాక బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు అందవలసిన పథకాలు కనుమరుగైపోయయాన్నారు. ఈ పథకాల మీద మాట్లాడే మంత్రులు లేరని, రాష్ట్ర ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతున్న ఏ ఒక్క ఎమ్మెల్యే గాని అసెంబ్లీలో మాట్లాడారని, వాళ్లకు సీఎం దగ్గర మెప్పుకోసం జై జగన్ అన్న అనే మాట తప్ప మరొకటి రాదని, ఈరోజు పార్టీ మనుగడ కోసం సామాజిక న్యాయ భేరీ యాత్ర కాదు అన్యాయ భేరీ యాత్ర చేస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనర్టీ వర్గాలు మోసపోయామని బాధపడుతున్నారని, ఏ వర్గానికి న్యాయం చేశారని ఈ బస్సు యాత్ర చేస్తున్నారని, ప్రజా స్పందన కరువైందని, అందుకు ఖాళీ కుర్చీలు నిదర్శనమని ఎద్దేవా చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగన్ పాలన ఒక చీకటి యుగమని, సామాజిక న్యాయం అంటే ఒకే కుటుంబానికి రెండు మూడు పదవులు ఇవ్వడమా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రచార పిచ్చి పట్టి పాలన గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో పాలన పడకేసిందని, జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పథకాలన్నీ రద్దయ్యాయని, ముందు వీటిపై మంత్రులు సమాధానం చెప్పాలని, విదేశీ విద్యా పథకం, పెళ్లి కానుక పథకం, సబ్సిడీ రుణాలు, కుల చేతివృత్తుల ఆదరణ పథకం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు రద్దు, ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ చట్టం ప్రయోగించడం, వక్ఫ్ ఆస్తులను పరిరక్షించిక లేకపోవడం వంటి అంశాలపై బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రులు సమాధానం చెప్పాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను మోసం చేసినందుకు రాబోయే రోజుల్లో జగన్‌కి తప్పక గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## గడప గడపకీ జనసేన ప్రస్థానం

### నెల్లూరు జనసేన నాయకులు



**నెల్లూరు (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గతంలో పనిచేసిన ప్రతి జన సైనికుడు గడప గడపకు చేరి వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతుతో వైసిపి పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ నెల్లూరు కపాడి పాలెంలోని మాల మహానాడు అధ్యక్షురాలు కాయల మేరిని కలిసి కుటుంబ సభ్యులను కలిసి జనసేన పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి, జిల్లా అధికార ప్రతినిధి కలువాయి సుధీర్, కాయల వరప్ర సాద్, కాయల మేరి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి పెరుగుతున్న ఆదరణ

### భయపడుతున్న జగన్ రెడ్డి



**పశ్చిమ గోదావరి, (జనస్వరం) :** రాష్ట్రంలో జనసేన పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి జగన్ రెడ్డి ప్రభుత్వం కులాల మధ్య అల్లర్లు సృష్టించి పార్టీపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తూ రాజమండ్రి, ఏలూరులో జనసేన పార్టీ విలేకరులతో సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్య దర్శులు శివదత్ బోడపాటి, బేతపూడి విజయ్ శంకర్, పార్టీ అధికార ప్రతినిధి పి.గౌతం రాజ్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, ఏలూరు టౌన్ అధ్యక్షులు కాశి నరేష్, ఇరు ప్రాంతాల పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ల, మారేళ్ల, గ్రామాల్లో జనసేన ప్రజా పోరాట యాత్ర



**పత్తికొండ (జనస్వరం) :** ముక్కెళ్ళ, మారెళ్ళ గ్రామాల్లో పర్యటిస్తూ, గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ముక్కెళ్ల మారెళ్ళ జనసేన పార్టీ నాయకులు, రామాంజి, లాలప్ప, వీరాంజనేయులు, పుండు కూర నాయుడు, వీరేశ్, ఎర్రి స్వామి, రాజశేఖర్, ఆధ్వర్యంలో జనసేన ప్రజా పోరాట యాత్ర కొనసాగించారు. జన సేన పార్టీ నియోజకవర్గ నాయకుడు రాజశేఖర్ మాట్లాడుతూ, తుగ్గలి మండ లంలో ముక్కెళ్ల ,మారెళ్ళ గ్రామాల్లో జనసేన ప్రజా పోరాట యాత్ర ద్వారా గ్రామాలలో పర్యటించారు. అనేక సమస్యలు గ్రామాలలో సమస్యలు మాదృష్టికి ప్రజలు తీసుకువచ్చారని తెలిపారు. అలాగే మేము కళ్లారా చూశాం, ముక్కెళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేదు, రోడ్లపై నీరు చేరి గుంతలు పడిన రోడ్ లో ఈ కాలనీవాసులు తిరుగుతున్న సంఘటన మేము చూశాం, అలాగే 6,7వార్డులో సిసి రోడ్లు లేవు ఈ వార్డులో కొంతమంది మమ్మల్ని కూడా నిలదీయడం జరిగింది. మీరు ఎలక్షన్ వస్తున్నాయి అని చెప్పి ఓట్లు కోసం అడగడానికి మా దగ్గరకు వస్తున్నారు. అనేక సంవత్సరాల నుంచి ఎన్ని ప్రభుత్వాలు మారినా, మా సమస్యలు మాత్రం తీర్చలేక పోతున్నారు, మేము అనేక సార్లు ఇలాగే మోసం పోతున్నాం, ఇప్పటికైనా మీరు ఈ సమస్యలు తీర్చండి అని, గ్రామస్తులు చెప్తుంటే చూసిన మాకు ఎంతో బాధ అనిపించింది. అదేవిధంగా డ్రైనేజీ కాలవలు 6,7 వార్డులలో నిండిపోయనా కూడా డ్రైనేజీ క్లీన్ చేయకుండా ఉన్న దృశ్యాలు చూశాం మరీ ముఖ్యంగా మెయిన్ రోడ్లో మోకాలు లోతు నీరు ఆగిన దృశ్యాలు చూశాం. అలాగే మారేళ్ల గ్రామం లో కూడా ప్రధాన రహదారి మధ్యలో నీరు నిలిచిన సంఘటన చూశాం. బీసీ కాలనీలో, సీసీ రోడ్లు లేవు డ్రైనేజీ వ్యవస్థ లేదు, అదేవిధంగా మారేళ్ల గ్రామం లో కూడా బొందిమడుగులకు వెళ్లేటప్పుడు లెఫ్ట్ సైడ్‌లో ఎస్సీ కాలనీ కి రహదారి వెంట ఎస్సీ కాలనీ వాసులు మోకాలు లోతు గుంతల పడిన రోడ్లో వెళుతున్నాము చెప్పడం చాలా బాధాకరం. సమస్య ఒకటి కాదు రెండు కాదు ఎన్నో చూశాం ఇప్పటికైనా, ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## జనసేనలోకి భారీ వలసలు



**పిఠాపురం (జనస్వరం) :** పిఠాపురం జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందనేది ఖాయం అనిపిస్తుంది. పార్టీలోకి పలువురు చేరికతో రోజు రోజుకు పార్టీ బలం పుంచుకుంటుంది. ఉప్పాడ గ్రామం బర్మా కాలనీ, రామిశెట్టిపేట గల వైసీపీ, టీడీపీల నుంచి సుమారుగా 100 మంది ముత్స్యకారులు సూరడా శ్రీను, మండల అధ్యక్షులు పట్టా శివ ఆధ్వర్యంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి శేషుకుమారి కండువాకప్పి శుభాకాంక్షలు తెయజేసారు. ఎన్నో ఏళ్లగా ముత్సకారులను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోలేదని, కాని జనసేన పార్టీ మత్స్యకారులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న తీరుకు పవన్ కళ్యాణ్ సిద్దంతాలు ఆశయసాధనకు ఆకర్షణీయమే పార్టీలో చేరికకు కారణమైందని వివరించారు. ఇంచార్జ్ శేషుకుమారి మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గ ప్రజలు జనసేన అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఇప్పటికే పలువురు పార్టీలో చేరారు. ఇక నుండి సీనియర్ నాయకులు సలహా మేరకు గ్రామ కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తున్నామని, గతంలో టీడీపీ పాలన ఇప్పుడు వైసీపీ పాలన విధానం విసుగుచెంది జనసేన వైపు మళ్ళుతున్నారన్నారు. పంటలు నష్టం వాటిలిన కౌలు రైతును ప్రభుత్వం కన్నెత్తి చూడకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు పవన్ కళ్యాణ్ మనసును కలచి వేసిందని, కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి కౌలు రైతుల్ని ఆదుకున్నారని తెలిపారు. జనసేన పార్టీలో చేరిన ముత్స్యకారులు తలరాతలు రానున్న రోజుల్లో మార్పుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని, ప్రతిఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తుందని హామీచ్చారు.జనసేన నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ కరణం చిన్నారావు, యు.కొత్త పల్లిమండలం అధ్యక్షులు పట్టా శివ, సూరాడ శ్రీను, దొడ్డి దుర్గా ప్రసాద్, పుణ్య మంతుల సూర్యానారాణ మూర్తి, మాజీ కౌన్సిలర్ కర్రీ కాశి, గంగిరెడ్ల సూరిబాబు, యండ్రపు శ్రీనివాస్, సురాడ ప్రతాప్, మోస రాజు, మోస ప్రసద్, కొడ నాగరాజు, గంపల నాగబాబు, దాసరి కట్లా రాజు, బొందు చిన్న, వంకా అతమరావు, కరే కాసులు, కొవ్వురి కోదండ మైలపిల్లి రవి, వినుకొండ అమ్మజీ, తోట సతీష్, దుర్గాప్రసాద్, కసిరెడ్డి నాగేశ్వరరావు జనసైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 95 శాతం హామీలు ఎలా పూర్తయ్యాయి ?

## జయరాం రెడ్డి



**అనంతపురం (జనస్వరం) :** సీఎం జగన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేకనేక హామీలను పూర్తి చేయక పోయినా.. నిస్సిగ్గుగా 85 శాతం హామీలు పూర్తి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారా.. మత్స్యకారుల సమస్యలను తీర్చే చేశారా.. చేనేత కార్మికుల సమస్యలన్నీ తీరి పోయాయా.. కాపు సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం వేల కోట్లు ఇస్తామన్నారు.. ఇంతవరకు ఎన్ని వేల కోట్లు ఇచ్చారని ప్రశ్నించారు. ఆర్య వైశ్యులు సత్రాలు నడిపి హక్కు వారికే ఇచ్చేసారా.. హిందూ దేవాలయాలకు 10 వేల నుంచి 85 వేల రూపాయలు ఇస్తామన్నారు ఇచ్చారా.. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన సమస్యలు ఎన్ని తీర్చారా.. క్రిస్టియన్ మైనారిటీల సమస్యలు అన్ని తీర్చే సారా సమాధానం చెప్పాలన్నారు. అగ్ర కులాల సంక్షేమం ఏమైంది.. పరిశ్రమల విషయానికొస్తే ఎన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారుల సమస్యలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్క రించారా.. నిరుద్యోగ సమస్య ఎక్కడికి వచ్చింది..వైఎస్సార్ రైతు భరోసా ఏంటి.. కౌలు రైతుల పరిస్థితి ఏంటి.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు సరైన వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయా అని నిలదీశారు. వైయస్సార్ చేయూత కింద బీసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ అక్కాచెల్లెళ్లకు సంవత్సరానికి '5,000 రూపాయలు ఉచితంగా అందిస్తున్నారా అని అడిగారు.. ఫీజు రియంబర్స్మెంట్ పరిస్థితి ఏంటి.. అవ్వతాతలకు 3 వేలరూపాయల పింఛన్ ఇస్తున్నారా.. వైఎస్సార్ జలయజ్ఞం పోలవరం, వెలుగొండ మిగతా ప్రాజెక్టుల పరిస్థితి ఏంటి.. పేదలందరికీ ఇల్లు ఇచ్చే, అగ్రిగోల్డ్ బాధితుల కష్టాలు తీర్చే చేశారా.. ఎస్టి ఎస్సి సంక్షేమం ఏమైంది.. మెరుగైన విద్య నైపుణ్య శిక్ష శిక్షణ ఎక్కడ.. జీవన బీమా 18 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న పౌరుడు సహజంగా మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్సార్ జీవిత బీమా పథకం ద్వారా లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ఎంత మందికి ఇచ్చారు.. ఈ పథకం అవులులో ఉందా.. జర్నలిస్టులకు ఆయా ప్రాంతాల్లో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏర్పాటు చేశారా వీరికి ముఖ్యమంత్రి వైసిపి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు మంత్రులు సమాధానం చెప్పిన తర్వాత 95 శాతం హామీలు పూర్తి చేశామని ప్రచారం తమకు అభ్యంతరం లేదని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి పేర్కొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం

## పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు (జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని ప్రజలందరూ ఆశీర్వదించాలని, పవనన్న ముఖ్యమంత్రి అయితేనే అగమ్యగోచరంగా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితిలో పురోగతి కనిపిస్తుందని, దానికోసమే పవన్ కళ్యాణ్ షణ్ముఖ వ్యూహాన్ని రూపొందించారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాటలో ప్రజలకు తెలిపారు. 16వ రోజున పవనన్న ప్రజాబాటలో స్థానిక మైపాడు రోడ్డు వెంగళరెడ్డి నగర్, రాధాకృష్ణ స్విమ్మింగ్ పూల్ రోడ్డు వద్ద ప్రతి ఇంటికి తిరిగి సమస్యలను అడుగుతుంటే పలువురు అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను విని వారితో మాట్లాడుతూ కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసారు. అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పటికే పవన్ కళ్యాణ్ అండగా నిలిచారని, తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధితులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ప్రభుత్వంలో కొద్దిమేర చలనం వచ్చిందని గుర్తు చేసారు. ఇప్పటికి కూడా పూర్తి స్థాయిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగలేదంటే దానికి కారణం వైసీపీ ప్రభుత్వ నిర్లిప్త ధోరణి, చేతకానితనం అని విమర్శించారు. రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో నెట్టిన జగన్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తులను కూడా వేలం వేస్తే ఆ సొమ్మును కూడా స్వప్రయోజనాలకు వాడుకుంటుందని ఎద్దేవా చేసారు. అగ్రిగోల్డ్ బాధితులకు తాము అండగా ఉంటామని, తమ ప్రభుత్వం ఏర్పడి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజుల్లోనే బాధితులందరికీ న్యాయం చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండించిన జనసేన నాయకులు



**రామచంద్రపురం, (జనస్వరం) :** ఏరుపల్లి గ్రామంలో పేదల ఇళ్ళ స్థలాలు ఇచ్చి వెనక్కి తీసుకుంటున్న వైసీపీ పార్టీ. వాలంటీర్లు, అధికారులు ప్రజలను ఇల్లు కట్టుకోకపోతే స్థలం తీసేసుకుంటాచని బెదిరింపులు చేస్తున్నారు. ఈ విషయంపై వెంటనే జనసేన పార్టీ ఎంపీటీసీ సాక్షి శివకృష్ణ, ఏరుపల్లి జనసైనికులు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు అధికారం ఇచ్చింది పేద ప్రజలకు న్యాయం చేయాలని రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామంలో జనసేన పార్టీ తరపున ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఏరుపల్లి గ్రామంలో ఈ ప్రభుత్వం కొంతమందికి పట్టాలు ఇచ్చింది కానీ అక్కడ వారికి ఏవిధమైన స్థలాన్ని చూపించకపోవడంతో ఉట్రుమిల్లి గ్రామానికి వచ్చిన మంత్రి చెల్లుబోయిన వేణుని జనసేన పార్టీ ఎంపీటీసీ సాక్షి శివక్రిష్ణ కుమార్ ప్రశ్నించగా మంత్రి నుండి సరైన స్పందన లేదు. ఆయన సరిగ్గా స్పందించి ఏమి చెప్పలేదు. మాకే సమాధానం చెప్పకపోతే సాధారణ పౌరుడికి ఇంక ఏమీ సమాధానం చెబుతారని ఈ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరఫున ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు బుంగారాజు సంపత్, కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న, గంగవరం మండలం అధ్యక్షులు చిర్రారాజ్ కుమార్, ఏరుపల్లి గ్రామ అధ్యక్షులు జడ్డు సతీష్, జనసేన పార్టీ ఎంపీటీసీలు, చిక్కాల స్వామి, మంచెందేవి, జనసేన నాయకులు కణితి రాంబాబు, రాంబాబు నాయుడు, చవ్వాకుల సతీష్ తదితర ఏరుపల్లి గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# టీం పిడికిలి పోస్టర్లు ఆవిష్కరణ

**శ్రీశైలం, (జనస్వరం) :** కర్నూలు జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంటలో జనసేనపార్టీ కార్యాలయంలో టీం పిడికిలి ప్రాజెక్టు 2 గోడ ప్రతులును జనసేన నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీబీఐ దత్తపుత్రుడుకి శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంట జనసేనపార్టీ నుంచి సవాల్. ఇంతవరకు మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు చెక్కుల పంపిణీ చేసిన వారిలో ఏ ఒక్కరైనా కౌలు రైతులు కాదని నిరూపించే దమ్ము ధైర్యం ఈ సిబిఐ దత్తపుత్రుడుకు ఉందా! అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకొని చనిపోయిన 3000 కౌలు రైతులుకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 3000 వేల కుటుంబాలకు 30 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ అధినేత గౌరవనీయులు పవన్ కళ్యాణ్. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని గొప్ప సంకల్పంతో టీమ్ పిడికిలి వారి సౌజన్యంతో గోడ పత్రికలు, ఆటో స్టిక్కర్లు పోస్టర్లు మాకు అందించిన టీం పిడికిలి రాజా మైలరపుకి శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంట జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి మన రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు ఏడు లక్షల రూపాయలు ఎంతమందికి అందించారో శ్వేతపత్రం విడుదల చేయాలని జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గం, సున్నిపెంట నుంచి డిమాండ్ చేశారు.




అలాగే ఈ సిబిఐ దత్తపుత్రుడు కౌలు తీసుకొని అప్పులు చేసి అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు సహాయం చేయడు. అప్పులు బాధతో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయలు సహాయం చేస్తూ, వారి కుటుంబాలకు భరోసా ఇస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న మా జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సహాయం పొందిన ప్రతి ఒక్కరూ దేవుడిగా పవన్ కళ్యాణ్ ని భావి స్తుంటే, ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ సీబీఐ దత్తపుత్రుడు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా జగన్ రెడ్డికి ఎందుకు అర్థం కావడం లేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తూనే ఉన్నారు. అలాగే రోజు రోజుకు జనసేన పార్టీపై ప్రజాదరణ పెరుగుతూ ఉంది. ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ప్రజల విజయాన్ని ఎవరు ఆపలేరు, అడ్డుకోలేరు, జనసేన పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులు మీరావలి, రౌతు అశోక్ కుమార్ పాల్గొని విజయవంతం చేశారు.

# దివ్యాంగులకు మొండిచెయ్యి



**బాపట్ల, (జనస్వరం) :** బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ సీఎం జగన్ మూడు సంవత్సరాల పాలనలో దివ్యాంగులకు చేసినది ఏమి లేదు. దివ్యాంగులకు ఇచ్చిన ఒక్క పెళ్ళికానుక హామీలు కూడా ఇంతవరకు కూడా నెరవేర్చలేదు. ఇదేనా జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాల పాలన అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు మహిళలపైన, లైంగిక దాడులు, అత్యాచారాలు, నిరుద్యోగులైన దివ్యాంగులకు ఉద్యోగాలు లేకుండా వ్యాపారాలు చేసుకోలేక అల్లాడిపోయిన మూడు సంవత్సరాల పాలన ఇదేనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఇదేనా అని ఎద్దేవా చేశారు. దివ్యాంగుల పెద్దవారు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు తెలుసుకోండి అని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకులు కంది వెంకటరెడ్డి, కె.రాజశేఖర్ రెడ్డి, షేక్ సుభాని, దేవి రెడ్డి శ్రీనివాసరావు, గంట నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడికి ఆర్థిక సాయం



**పాలకొండ, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం తూడి గ్రామానికి చెందిన మోయ్యి.బాలకృష్ణకు కొద్దిరోజుల నుండి అనారోగ్యం కారణంగా రోజు రోజుకి ఆరోగ్య పరిస్థితి చాలా ఆందోళనకరంగా మారింది. పాలకొండ జనసేన నాయకులు గర్భాన సత్తిబాబుకి విషయం తెలియ చేయడంతో వెంటనే గ్రామానికి చేరుకొని బాధితుడి యోగ క్షేమాలను తెలుసుకొని చికిత్స చేసిన డాక్టర్‌కి ఫోన్ చేసి అతని ఆరోగ్య సమస్యను తెలుసుకొని బ్లడ్ అవసరమని చెప్పగానే వెంటనే బ్లడ్ ఇప్పించి, మందులు ఖర్చు నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేస్తూ, అలాగే ఆయనకి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేపట్టండి

## జనసేన నాయకులు యు.పి.రాజు



**రాజాం, (జనస్వరం) :** రాజాం మున్సిపల్ కమిషనర్ డి.టి.వి కృష్ణారావుకి రాజాం మున్సిపాలిటీ పరిధిలో గల బుచ్చిం పేట గ్రామంలో పారిశుధ్ధ్య సమ స్యలపై రాజాం నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు యు.పి.రాజు వివ రిస్తూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కమి షనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యు.పి. రాజు, ఎంపీటీసీ అభ్యర్థి సామంతుల రమేష్, నమ్మి దుర్గారావు, రామకృష్ణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజోలు (జనస్వరం) :** మలికిపురం మండలం, కత్తి మండ గ్రామానికి చెందిన కటికరెడ్డి సాయికి ప్రమాదవశాత్తూ కాలికి ఆపరేషన్ నిర్వహించారు. బోనం దుర్గా ప్రసాద్ జనసేన కువైట్ గ్రూప్ వారికి తెలియజేశారు. వెంటనే స్పదించి అతని మందుల కోసం ఖర్చులకి జనం కోసం మనం జనసేన రాజోలు కువైట్ గ్రూపు సభ్యులు యర్రంశెట్టి బాబీ, సభ్యులు 10000 ఆర్థిక సహాయాన్ని అం దించారు. జనసేన నాయకులు పంచదార చినబాబు, జనసేన వార్డ్ నంబర్ అడబాల నగేష్, రేకపల్లి నాగరాజు అందజేశారు. జనం కోసం మనం జనసేన రాజోలు కువైట్ సభ్యులకి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# మదనపల్లెలో పన్నుల పేరిట పేద ప్రజల నుండి దోపిడి

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత

**మదనపల్లె, (జనస్వరం) :** పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ఒక వైపు మరోవైపు పెంచిన ఆస్తిపన్ను నిత్యవసర వస్తువులు ధరలతో ప్రజల ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే పుండుపై కారం చల్లినట్టు యూజర్ చార్జీలు(చెత్త పన్ను) మోగుతున్నాయి. ఇప్పటికే అనూహ్యంగా పెంచిన ఆస్తిపన్ను, నీటి పన్ను చెల్లించే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలు క్లాప్ పథకం అమలుపై పెదవి విరుస్తున్నారని అనిత అన్నారు. త్వరలోనే మదనపల్లి పురపాలక సంఘం పరిధిలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ పథకం కింద చెత్త పన్ను వసూలు చేయడానికి 33 వాహనాలను సిద్ధం చేశారు. మదనపల్లి పురపాలక సంఘం పరి



ధిలో 35వ వార్డులో అధికారుల లెక్కల ప్రకారం 30 వేల ఇళ్లు ఉన్నాయి. ఇందులో అధికారికంగా 1,35,639 మంది జనాభా ఉండగా అనధికారికంగా 1.70 లక్షలు పైబడి ఉండొచ్చని అంచనా. ఇందులో 42 మురికివాడలు ఉండగా 60 వేల పై చిలుకు జనాభా ఉన్నారు. నివాస గృహాలు, నివాసేతర, వ్యాపార భవనాలు, మురికివాడలుగా పురపాలక సంఘం అధికారులు ఇప్పటికే నోటిపై చేసారు. పురపాలక సంఘం చెత్తను తరలించడానికి వాహనాలు సిద్ధం చేసింది. ఏ క్షణంలో అయినా ఈ పథకాన్ని అమలు చేయవచ్చు. దీంతో నెలకు 60 రూపాయలు స్లమ్ కేటగిరికి 30 రూపాయలు ధర నిర్ణయించగా దీన్ని సవరించి 100 రూపాయలు 50 రూపాయలు చేశారు. పెంచిన ధరలు పన్నులతో పేద ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే తాజాగా ఈ చెత్త వేయడం చాలా అన్యాయమని వాపోయారు. నెలకు 35 లక్షలు వసూలు చేయడానికి పురపాలక సంఘం రంగం సిద్ధం చేయడం చాలా దుర్మార్గ కరమైన చర్య అని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## గ్రామాల్లో పర్యటిస్తున్న పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం (జనస్వరం) :** పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడీ శేషుకుమారి జల్లూరు గ్రామంలో జనసేన పర్యటన సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి పూలమాలవేసి జై భీమ్ అని ఆ మహనీయుని తలచుకుని పర్యటించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేనపార్టీ సిద్ధాంతాలు తెలియజేసి సామాన్యుడికి అండగా ఉండే పార్టీ జనసేన అని, ఈసారి పవన్ కళ్యాణ్‌ని సీఎంని చేసి మంచి పరిపాలన చూడాలని ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామ పర్యటన విజయవంతం చేసిన జల్లూరు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ పీఏసీ సభ్యులు నాగబాబు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం (ఎస్‌వీఎన్ హోటల్)లో జన సేన పార్టీ (పీఏసీఎస్) సభ్యులు కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో విజయనగరం జిల్లాలోని ఉన్న నియోజకవర్గాల క్రియాశీలక సభ్యులు, ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శృంగవరపుకోట జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు పెదిరెడ్ల రాజశేఖర్ ప్రసంగిస్తూ నియోజక వర్గంలో సేవా కార్యక్రమాల చేస్తూ, కష్ట, నష్టాల్లో నా వంతు సహాయ సహకా రాలు అందిస్తూ ఇప్పటి వరకు 1,000 మందిని పార్టీలో జాయిన్ చేశానని, మొత్తం నియోజకవర్గ స్థాయిలో 5000 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి ఆకర్షితులై రానున్న ఎన్నికల్లో ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారని కచ్చితంగా శృంగవరపుకోట నియోజకవర్గంలో జనసేన పార్టీని ఇంకా బలోపేతం చేసి కృషి చేసి కచ్చితంగా విజయకేతనం ఎగుర వేస్తామని తెలియజేశారు.

## జనబలంతో జనంలోకి జనసేన



**దెందులూరు (జనస్వరం) :** గంగన్నగూడెం గ్రామం లో కొఠారు ఆదిశేషు నేతృత్వంలో చేపట్టిన జనంలోకి జనసేన కార్యక్రమాన్ని గురువారం విజయ వంతంగా కొనసాగించారు. కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ ఇంటిటికి వెళ్ళి మ్యానిఫెస్టో ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా వివరిస్తూ పార్టీ సిద్ధాంతాలను బలం గా జనంలోకి తీసుకెళ్తున్నామని, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసు ను ప్రజలు నిరంతరం గుర్తుంచుకోవాలనే ఉద్యేశంతో ఇంటిటికి గాజుగ్లాసుని ఇచ్చి, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. జనసేనకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ మార్పుకు సూచన అని, ముందు ముందు మరింత వేగంతో ప్రజల్లోకి పార్టీని తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి తేజశ్వి, కావూరి వాణి, దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు, తిరుపతి వాసు, పూజా రి సీతారాం, పరసా వెంకటధర్మతేజ, ఉజ్జు నాగరాజు, ఏనుగు రామకృష్ణ, త్సవలం నాగబాబు, ఇంటూరి కృష్ణ,పట్టపు నాగ రాజేష్ కుమార్, అక్కునా యుడు, నిమ్మన రవికుమార్, చిన్నాల మోహనసాయి, సాయితేజ, భార్గవ్, గంగన్న గూడెం నుండి చందు, బాలయోగి, వినయ్, కిషోర్, దాసుబాబు, నాగేంద్ర, నరేష్, ప్రభాస్, రాజేష్, సుమంత్, అశోక్ తదితర జనసేన నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ భారీ నిరసన ర్యాలీ

**చంద్రగిరి (జనస్వరం) :** చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఉన్న అంబేద్కర్ గారి విగ్రహాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేయాలని పలుధఫాలు అధికార ప్రభుత్వాన్ని కోరారు. ఫలితం లేకపోవడంతో, అంబేద్కర్ యువజన సంఘాలతో కలిసి చంద్రగిరి జనసేన నాయకులు దేవర మనోహర నాయకత్వంలో చంద్రగిరి బ్రిడ్జి కూడలి నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ అంబేద్కర్ తాత్కాలిక విగ్రహానికి పూలమాల వేసి, అక్కడ నుండి ఎం.ఆర్.ఓ ఆఫీసు వద్దకు వెళ్లి వారికి అంబేద్కర్ శాశ్వత విగ్రహ ప్రతిష్ట చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవర మనోహర మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత ఇచ్చింది కృష్ణుడు, ముస్లింలకు ఖురాన్ని ఇచ్చింది మహమ్మద్ ప్రవక్త, క్రిస్టియన్స్ కి బైబిలిచ్చింది జీసస్, అలా భారతీయులకు రాజ్యాంగాన్ని ఇచ్చి అంబేద్కర్ దేవుడయ్యారని పేర్కొన్నారు. వీధి వీధికి వై.ఎస్.ఆర్ విగ్రహాన్ని పెట్టిన ప్రభుత్వానికి, అంబేద్కర్ విగ్రహం ఎందుకు అడ్డు వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, మండల అధ్యక్షులు సుంజీవి హరి, వేంకట రాయల్, సుబ్రమణ్యం, పలు మండల నాయకులు కిరణ్, చరణ్ రాయల్, మురళి, ఆశా, రాకేష్, సాయి లక్ష్మణ, రాంబాబు, ప్రతాప్, సాయి, దామినేడు యువరాజ్ బాల గుర్రప్ప, శేఖర్, వెంకటేష్, హరీష్, ఇతర జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.



## కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ




**పెనుకొండ (జనస్వరం) :** రొద్దం మండలం ప్రతీ గ్రామ పంచాయతిలోని పల్లెల్లో జనసేన కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్లు ఆవిష్కరించారు. జనసేన పార్టీ రొద్దం మండల అధ్యక్షులు గంగాధర్ సహకారంతో నిస్వార్థ జనసైనికుల ఆధ్వర్యంలో 2000 వాల్ పోస్టర్స్, 250 వాల్ స్టికర్స్ ను రొద్దం మండలం లోని ప్రతీ గ్రామంలో అతికించారు. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు చెక్కుల పంపిణీ చేసిన వారిలో ఏ ఒక్కరైనా కౌలు రైతులు కాదని నిరూపించే దమ్ము ధైర్యం ఈ సిబిఐ దత్తపుత్రుడుకు ఉందా! అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్య చేసుకొని చనిపోయిన 3000 కౌలు రైతులుకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 3000 వేల కుటు ంబాలకు 30 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి తెలియజే యాలని గొప్ప సంకల్పంతో టీమ్ పిడికిలి వారి సౌజన్యంతో గోడ పత్రికలు, ఆటో స్టిక్కర్లు పోస్టర్లు మాకు అందించిన టీం పిడికిలి రాజా మైలరపుకి కృతజ్ఞతలు తెలిపారు.

## కనిగిరి నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం



**కనిగిరి (జనస్వరం) :** రేగులచేలుక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ తిరునాళ్ళలో పాల్గొన్న ప్రకాశం జిల్లా కార్యదర్శి, కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త యాలమందల రహిముళ్ళ జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం నిరంతరంగా కృషి చేయాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, సీఎస్ పురం మండల అధ్యక్షులు జానపాటి రాజ, పామూరు మండల నాయకులు గుత్తి. మాహిత్, గుత్తి అఖిల్, ముత్తు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో జనసేన పార్టీలోకి చేరికలు



**కర్నూలు (జనస్వరం) :** జనసేన సిద్దాంతాలు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి కర్నూలు జిల్లా యువత జనసేన పార్టీలోకి చేరారు. రాష్ట్ర ప్రజల కోసం, యువత భవిష్యత్తు కోసం, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడవడానికి కోడుమూరు నియోజకవర్గం పసుపుల గ్రామం నుంచి ముందుకు వచ్చిన 40 మంది మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ యువకులను పాణ్యం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చింతా సురేష్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అమరుల త్యాగం ఈనాటి మన జీవితం

### తెలంగాణ జనసేన నాయకులు

**పాలకుర్తి (జనస్వరం) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లికి, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేడిద ప్రశాంతి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం ఒక చారిత్రాత్మక ఘట్టం. ప్రజలంతా ముక్తకంఠంతో కోరి సాధించుకున్న ఒక అపురూప విజయం. ఈ విజయం కోసం ఎంతోమది ప్రాణాలు దారబోశారు. మరెందరో తమ జీవితాలను అర్పించారు. వారి త్యాగాల ఫలితమే నేటి మన తెలంగాణ రాష్ట్రం. పాలన మారింది కానీ ప్రజలు బతుకులు మారడం లేదన్నారు, ఆర్భాటాలే తప్ప సరైన అభి వృద్ధి జరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఎనిమిదేళ్ల గడిచిన నియామకాలు పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. స్వరాష్ట్ర పాలన ఎనిమిదేళ్లుగా నిరుద్యోగ సమస్య పరిక్షించలేదు గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ రాష్ట్రం ఏర్పడి నేడు అప్పుల రాష్ట్రంగా మిగిలి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల సైదులు, పూజారి సాయి, ఎన్. రవి, జనసైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితుల సమస్యలను పరిష్కరించాలి

## ఆర్డీఓకి వినతిపత్రం అందజేసిన రాజంపేట జనసేన నాయకులు



**రాజంపేట, (జనస్వరం) :** అన్నమయ్య వరద బాధితుల సమస్యల పరిష్కారంలో భాగంగా ఆర్డీఓ కొండరామిరెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు జనసేన నాయకులు చెంగారి శివ ప్రసాద్ తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్ట్ కింద వరదల కారణంగా రాజంపేట మండలం మందపల్లి, పులపుత్తూరు, వడ్డెపల్లి, తోగురుపేట, రామచంద్రపురం, గుండ్లూరు, రాచపల్లి తదితర గ్రామాలు గతంలో నష్టపోయాయి. సదరు గ్రామ ప్రజలు ఇండ్లు కూలిపోయి, ఆస్తి నష్టం, పంట నష్టం, ప్రాణ నష్టాన్ని భరించవలసి వచ్చింది. సదరు గ్రామ పొలాల్లో 5 నుండి 7 అడుగులు ఇసుక మేటలు పేరుకుపోయి పంటలు పండించుకొనుటకు వీలు లేకుండా పోయింది. సదరు గ్రామస్థులు సరైన నష్టపోయిన పరిహారాన్ని అందుకోలేదు. వారికి ఎటువంటి నివాస గృహాలు నిర్మించలేదు. అలాగే వారికి మెరుగైన వైద్య సదుపాయలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరడమైనది. అదే విధంగా పొలాల్లో పూడిపోయిన బోర్లను కూడా సరి చేయలేదు. మునకకి గురైన గ్రామ నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశం కల్పించవలసిందిగా కోరడమైనది. సదరు గ్రామల రహదారుల ఏర్పాటు చేయవలెను.

మరి ముఖ్యంగా ఉచిత త్రాగు నీటి సౌకర్యం కల్పించవలసిందిగా కోరడమైనది జనసేన నాయకులు చెంగారి శివ ప్రసాద్ తెలియజే సారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షైక్ అబ్దుల్ లతీఫ్, లీగల్ సెల్ కత్తి సుబ్బారాయుడు, అజయ్ వేల్పుల, మారన్, మస్తాన్ రాయల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో వేయటం ఖాయం

### చెన్నారెడ్డి మనుక్రాంత్



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీలో మన ఊరు మన కార్యకర్త మన జనసేన మొదటి విడతలో భాగంగా జనసేన పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న కార్యకర్తల గడప గడపకు వెళ్లి వారి కుటుంబ సభ్యుల మద్దతు తీసుకునే భాగంగా కార్యక్రమం చేపట్టారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ని స్వాగతించిన హౌస్ ఫర్ ఆల్ నివాసులు. 54డివిజన్ ముఖ్య నాయకులు మొయిన్, సుల్తాన్ ల కుటుంబ సభ్యులను కలిసారు. వారు మాట్లాడుతూ జగన్ వచ్చిన దగ్గర నుండి కరువుతో అల్లాడుతున్నామన్నారు. చెత్త దుర్గందం, దోమలతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నా పట్టించుకోవటం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన పేద కుటుంబానికి అండగా జనసేన పార్టీ

**- బాధిత కుటుంబానికి పరామర్శ**

**- రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన జనసేన పార్టీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్**



**కొండపల్లి, (జనస్వరం) :** ఈదురు గాలి ప్రభావానికి నిరాశ్రయులైన పేద కుటుంబానికి జనసేన పార్టీ నేతలు అండగా నిలిచారు. కొండపల్లి పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఇటీవల వీచిన ఈదురు గాలికి ఇంటిపైన రేకులు పూర్తిగా విరిగిపోయాయి. దీంతో ఆ కుటుంబం నిరాశ్రయులైంది. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు శుక్రవారం ఇందిరమ్మ కాలనీ వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ తన వంతు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉంటే ఆదుకునేది జనసేన పార్టీ మాత్రమేనన్నారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వై.నాగేశ్వరరావు, పులిపాక ప్రకాష్, బత్తిన శ్రీనివాసరావు, చెన్నం శెట్టి కోటేశ్వరరావు, రామంజి, సురేష్, జగదీష్, రమేష్, వీర మహిళలు బొలియశెట్టి విజయ దుర్గ, హేమలత, రాణి, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### జనసేనపార్టీ తరపున డిమాండ్

**రాజంపేట (జనస్వరం) :** టి. సుండుపల్లి మండలంలోని వడ్లతురకపల్లిలో ఉండే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జనసేనపార్టీ తరపున జనసేన నాయకులు రామ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి ప్రధాన సమస్యలు షేక్ అక్తర్ ఉన్నిశా ఇదే ఊరిలో 15 సం. నుంచి కాపురం ఉంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. కనీసం వాళ్ళకి సొంత ఇంటి స్థలం, గృహం కానీ లేని దీన పరిస్థితిలో ఉన్నారు. ప్రస్తుతానికి అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఇంటి స్థలం పక్కా ఇళ్లు మంజూరు చేయవలసిందిగా ఆ కుటుంబం విన్నవించుకుంటుంది. అదేవిధంగా ఈ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పది సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు మంజూరు చేసినటువంటి పక్కా ఇల్లు నిర్మించుకున్నారు. అవి నిర్మాణాలు జరిగినప్పుడు నాణ్యత లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు సీలింగ్ లో లీక్ అవుతూ ఇళ్ళల్లో నివసిస్తున్న నివాసితులు చాలా రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారు, సీసీ రోడ్లు కానీ, వీధి దీపాలు కానీ లేవు. ప్రభుత్వ అధికారులు తక్షణమే పరిశీలించి గ్రామస్తులకు తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.



## "జనం వద్దకు - జనసేన" కార్యక్రమం




**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, చలివేంద్రి గ్రామం బి.సి కాలనిలో జనసేన పార్టీ నాయకులు మత్స పుండరీకం ఇంటి ఇంటికి వెళ్ళి జనసేన పార్టీ మేనిఫెస్టో గురించి మహిళలకు, యువతకు, పెద్దలకు తెలియజేసారు. జనం వద్దకు జనసేన అనే కార్యక్రమాన్ని చలివేంద్రి గ్రామంలో ప్రారంభించారు. ప్రజలు దగ్గరకు వెళ్ళి పలు కుటుంబాలను పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్రలో భాగంగా 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని మత్స పుండరీకం అన్నారు. జనసేన పార్టీ గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. అలాగే వృద్దులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే, జనసేన పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలని ప్రజలను కోరారు. జనం వద్దకు జనసేన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి జనసైనికుడు మీ మీ గ్రామంలో రోజుకి ఒక గంట - ప్రజలకు జనసేన పార్టీ గురించి తెలియజేయండి అని జనసైనికులకు మత్స పుండరీకం కోరారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రి గ్రామ జనసైనికులు దత్తి గోపాలకృష్ణ, బొత్స. సింహచలం, బొత్స.శ్రీనివాస రావు, గర్బన రాంబాబు, కర్ణేన పవన్ సాయి, బి.పి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు సందీప్ ఆధ్వర్యంలో చేరికలు



**విశాఖపట్నం (జనస్వరం) :** జనసేన పీ.ఏ.సీ. సభ్యులు కొణిదెల నాగబాబు ఉత్తరాంధ్ర పర్యటనలో పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. జనసేన సిద్ధాంతాలు, విధానాలకు ఆకర్షితులై విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఇంచార్జి డా. పంచకర్ల సందీప్, భీమిలి నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో నాయకులను నాగబాబు పార్టీ కండువాలతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు.

## న్యాయం కోసం అడిగినందుకు అరెస్టులు చేస్తారా?

**- బాలికకు న్యాయం జరగాలి**

**- తెలంగాణ జనసేన నాయకులు**

**తెలంగాణ, (జనస్వరం) :** జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనర్ బాలిక అత్యాచారం కేసు విషయంలో నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని తెలియజేస్తూ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన జనసేన పార్టీ తరపున రాష్ట్ర నాయకులు నేమూరి శంకర్ గౌడ్ ని, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగంన్ని, మహిళ చైర్మన్ కావ్యని, ప్రధాన కార్యదర్శి శిరీషని, గ్రేటర్ నాయకులను వీర మహిళలను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## అగ్ని బాధిత కుటుంబాలను పరామర్శ



**రాజాం (జనస్వరం) :** రాజాం నియోజకవర్గం సంతకవిటి మండలం మంతిన గ్రామంలో ఎనిమిది ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైన విషయం తెలిసికున్న నియోజకవర్గ జనసేన నాయకులు ఉర్లాపు పోలరాజు (యు.పి.రాజు) ఆ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పునరావాస చర్యలు చేపట్టి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేసారు. ఆయనతో పాటు మండల నాయకులు గొర్లె.గోవిందరావు, వెంకట నాయుడు, దాలి నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకి నిత్యావసర సరుకులు అందించిన రాజాం జనసేన నాయకులు



**రాజాం (జనస్వరం) :** నియోజకవర్గం, సంతకవిటి మండలం, మంతిని గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో 8 ఇల్లు పూర్తిగా ధ్వంసమైయ్యాయి. విషయం తెలుసుకున్న రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్ని రాజు బాధితులను పరామర్శించి వారికి నెలకు సరిపడా సరుకులు అందజేశారు. అలాగే ప్రభుత్వం తరపున అందవలసిన తక్షణ సాయం కోసం ఎమ్మార్వోని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ని రాజు తో పాటు జనసైనికులు మనోజ్ కుమార్, చీమల గోవింద్, రంగస్థలం గోవి ఒద్, అన్నం నాయుడు, వెంకట నాయుడు, శంకర్, లెంక అన్నం నాయుడు, నారాయణ రావు, ధ్రువ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి మూడేళ్ళ పాలనలో అభివృద్ధి శూన్యం

### ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల



**ప్రకాశం, (జనస్వరం) :** జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా యువతకు ఉపాధి కరువైందని, రైతన్నకు భరోసా కరువైందని, మహిళలకు భద్రత కరువైందని, దళితుల మీద దాడులు ఎక్కువయ్యాయని కళ్యాణ్ అన్నారు. అలాగే జగన్ రెడ్డికి ఓటు బ్యాంకు మీద ఉన్న శ్రద్ధ, రాష్ట్ర అభివృద్ధి మీద లేకపోవటం బాధాకరమన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఈ జగన్మోహన్ రెడ్డి చేస్తుంది ఒక్కటే డైవర్షన్ పాలిటిక్స్, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాడు. ప్రశ్నించే వారి మీద అక్రమ కేసులు పెడుతూ వారిని ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఈ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవటం జరిగింది. సంపద సృష్టించకపోగా అప్పులు చేసి పంచుతూ మేమేదో ప్రజలను ఉద్దర ఇస్తున్నామని మాయ మాటలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో మీ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలప డం ఖా యమని కళ్యాణ్ ముత్యాల ధ్వజమెత్తారు.

## "ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట" ప్రారంభం





**ఏలూరు, (జనస్వరం) :** ఏలూరు నియోజకవర్గంలోని 1వ డివిజన్ కొమడవోలు పంచాయతీలో "ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట" కార్యక్రమంలో భాగంగా అధికార పార్టీ చేస్తున్న అరాచకాలను అబద్ధపు ప్రచారాలను ప్రతి ఇంటికి తెలిసేలా జనసేన పార్టీ ఏలూరు నియో జకవర్గ కన్వీనర్ వివరిస్తూ రాబోయే కాలంలో జనసేన పార్టీ మరింత బలం చేకూర్చుకొని ప్రజలకు అండగా పవన్ కళ్యాణ్ ఉంటారని ప్రజలకు తెలియపరిచారు. ఏలూరు నియోజకవర్గంలో అన్ని డివిజన్ లో ఉన్న ప్రతి సమస్యపై నాకు అవగాహన ఉన్నదని జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తానని నియోజకవర్గ కన్వీనర్ రెడ్డి అప్పల నాయుడు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1 వ డివిజన్ నాయకులు శేషపు వెంకట దుర్గా ప్రసాద్, నాగులపల్లి మురళి, దంపనబోయిన కృష్ణ, మల్కాపురం మాజీ ఎంపిటిసి జంగా నారాయణరావు, కడలి గణేష్, ఉన్నమట్ల రాఘవాచార్యులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.


## రక్తదానంలో జనసేన ఎప్పుడు ముందు ఉంటుంది ఎంపీటీసీ సిక్కోలు విక్రమ్





**శ్రీకాకుళం (జనస్వరం) :** అత్యవసర సమయంలో వీర మహిళ అయినటువంటి బొబ్బిలి గ్రామనికి చెందిన పాణి పూరి బడ్డీని నడుపుకొని కొల్లివలసలో బతుకుతున్నారు. అను కోకుండా సత్యవతికి కాళ్ళకి ఆపరేషన్ వల్ల రక్తం కావాల్సి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఆముదాలవలస నియో జకవర్గం చిన్నలంకం గ్రామానికి చెందిన జనసైనికుడు జయ రాం తమ్ముడు రక్తదానం చేశారు. సమయానికి బ్లడ్ ఇచ్చి మా కుటుంబానికి చాలా సాయం చేశారని కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు. రాగోలు బ్లడ్ మేనేజర్ మహేష్, మోహన్, ఎంపీటీసీ సిక్కోలు విక్రమ్ పాల్గొన్నారు.













జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl